మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 01.05.2026 | సంపుటి : 01 | సంచిక : 115 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 01.05.2026 | Volume : 01 | Issue : 115 | Pages : 12 | Cost : 2/- |

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

- ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం
- టిఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్


2లో

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

- తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం


2లో



## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

**భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్**

**అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి**

**కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని ఆదేశం**

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ మిగతా2లో...

## జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం మిగతా2లో...



## త్వరలో ట్రైబల్ వర్సిటి క్యాంపస్ నిర్మాణం

**రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు**

**ప్రధాని పర్యటనపై కిషన్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. మిగతా2లో...

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

- ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం
- వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి
- కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భ ంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్ల సుదీర్ఘకా లంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగి లాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్క రణలు తీసుకొచ్చామన్నారు. మిగతా2లో...

## ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

**● 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు ● 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్ ● 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్ ● ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్**




**అమరావతి,ఏప్రిల్ 30 :** ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల య్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితా లను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించ గా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశా లల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం మిగతా2లో...

## సలహాదారుగా విహెచ్ నియామకం


2లో

## హైదరాబాద్ పోలీసుల 'వ్యూహం'.. దేశానికే దిక్సూచి

**● ఢిల్లీని కదిలించిన ఆపరేషన్ ఆక్టోపస్ ఉన్నత స్థాయి సమీక్షకు దారితీసిన పోలీసుల తెగువ 'మ్యూల్' ఖాతాల వేటకు జాతీయ కార్యాచరణ ● రంగంలోకి ఐ4సీ, సీబీఐ, ఆర్బీఐ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్30 :** నగరం లో తమ పంజా విసురుతున్న సైబర్ నేరగాళ్ల అక్రమ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించేం దుకు హైదరాబాద్ పోలీసులు ఎక్కుపెట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' అస్త్రం ఇప్పుడు దేశవ్యాప్త సమరానికి దిక్సూచిగా మారింది. 32 మంది బ్యాంక్ అధికారులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగర పోలీస్ యంత్రాంగం ప్రదర్శించిన అసమాన తెగువ, వ్యూహాత్మక చొరవ దేశ రాజధాని ఢిల్లీని కదిలించడమే కాక, కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించేలా ప్రేరేపించింది. డిజిటల్ ఆర్థిక మోసాల్లో కీలకమైన 'మ్యూల్' ఖాతాల అక్రమ చలామణీని ఛేదించడంలో హైదరాబాద్ పోలీసులు సాధిం చిన అద్భుత విజయాలను కేంద్ర ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఒక ఆదర్శ నమూనాగా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నేతత్వంలో ఢిల్లీలో గురువారం జరిగిన కీలక సమావేశం.. సైబర్ నేరాల నియంత్రణలో ఒక నవశకానికి నాంది పలికింది. హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు. ముఖ్యంగా అమాయకుల పేరిట తెరిచే మ్యూల్ ఖాతాలను మిగతా 2లో...

## 20పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

**ఢిల్లీలో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణం**

**క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్లు**

**మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు గ్యారెంటీ**

**ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణ**



2లో

## శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

**● కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం**

**● మేడు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు.

మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

**హైదరాబాద్/అమరావతి,ఏప్రిల్ 30 :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశ ముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకా రం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్టాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేం దుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయా దేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిష నర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డులను అందచేసిన పొంగులేటి

## అర్హులందరికీ అందచేస్తామని ప్రకటన



**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ పక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ పోలీసుల 'వ్యూహం'.. దేశానికే దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

నేరగాళ్లు ఎలా వినియోగించు కుంటున్నారో పక్కా ఆధారాలతో సహా బహిర్గతం చేయడంతో కేంద్రం అప్రమత్తమైంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అందించిన క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా ఐ4సీ, సీబీఐ, ఆర్బీఐ వంటి అగ్రశ్రేణి సంస్థలతో పాటు వివిధ బ్యాంకుల ఉన్నతాధి కారులతో కేంద్రం ప్రత్యేక సమీక్ష నిర్వహిం చింది. ఈ భేటీలో హైదరాబాద్ పోలీసుల పనితీరును ప్రత్యేకంగా కొనియాడడమే కాకుండా, ఇక్కడి విజయవంతమైన మోడల్‌ను దేశమంతటా అమలు చేయాలని నిర్ణయించింది.
నేరగాళ్ల వేటలో మరింత వేగం పెంచేందుకు 'మ్యూల్ హంటర్. ఏఐ' అనే కత్రిమ మేధస్సు సాధనాన్ని తక్షణమే వినియో గంలోకి తీసుకు రావాలని ఆర్బీఐ బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. సమన్వయ లోపం లేకుండా పోలీసులు, బ్యాంకులు రియల్ టైం డేటాను పంచుకో వాలని, ఎస్ఎల్బీసీల ద్వారా ప్రజల్లో విస్తృత అవగా హన కల్పించాలని ఈ సమావేశం దిశానిర్దేశం చేసింది.
హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ప్రదర్శించిన ఈ కార్యదక్షత మిగిలిన రాష్ట్రాలకు స్ఫూర్తిదాయ కమని కేంద్ర అధికారులు అభిప్రాయ పడ్డారు.
వెరసి, హైదరాబాద్ పోలీసుల అలుపెరగని పోరాటం ఇప్పుడు దేశవ్యాప్త సైబర్ భద్రతకు ఒక కొత్త మార్గదర్శిగా నిలు స్తూ, మోసగాళ్ల ఆట కట్టించేందుకు యావత్ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసింది.

# 20పైగా అంశాలకు కేబినేట్ ఆమోదం

**అమరావతి,ఏప్రిల్ 30 :** ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల వంటి అంశాలపై క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు మూడున్నర గంటలపాటు సమావేశమైన మంత్రివర్గం.. దాదాపు 20కిపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఢిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్లతో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందన్నారు. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యువల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యుటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు అంగీకారం తెలిపింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్ల వ్యయానికి అంగీకారం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి పచ్చజెండా ఊపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో 21 కొత్త పోస్టులు సృష్టించేందుకు అంగీకారం తెలిపింది.
రూ.2,540 కోట్లతో అమరావతిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. కృష్ణానది ఫ్లడ్ ప్రొటెక్షన్ పనులతో పాటు అమరావతిలోని సచివాలయం గ్లాస్ క్లాడింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్ట్ బాధితులకు గృహ యూనిట్ ఖర్చు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్ కోసం రూ.798 కోట్ల ప్రణాళికతో పాటు ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతుల కోసం రూ.580 కోట్ల ప్రణాళికకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

# త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట- విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'మీ కృషి, అంకితభావం ఫలించాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. ఇది ఒక పరీక్ష మాత్రమే. మళ్లీ ధైర్యంగా ప్రయత్నించండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు.మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా - 96.07శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ 95.85శాతం ఉత్తీర్ణత సాధించింది. మూడో స్థానంలో విజయనగరం - 91.08శాతం, చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా - 57.12శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు ఇలావున్నాయి. కర్నూలు జిల్లా - 71.08,విశాఖపట్నం - 89.51,గుంటూరు - 88.89,తూర్పు గోదావరి - 88.49, కృష్ణా జిల్లా- 88.06, ఎన్టీఆర్ జిల్లా -87.91,నెల్లూరు - 87.37,అనంతపురం - 77.17, చిత్తూరు- 76.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం హాజరైన విద్యార్థులు - 6,18,131కాగా, ఉత్తీర్ణులైన విద్యార్థులు - 5,26,954 పాసయ్యారు. రీకౌంటింగ్ / రీ-వెరిఫికేషన్: ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు మే 1 నుంచి మే 7వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజు చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారి కోసం మే 25 నుంచి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అపరాధ రుసుము లేకుండా మే 9 వరకు, రూ.50 అపరాధ రుసుముతో మే 10 నుంచి మే 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. స్జబెక్టు వారీగా మార్కుల మెమోలు నాలుగు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

# సలహాదారుగా విహెచ్ నియామకం

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. క్యాబి నెట్ హోదా కల్పించి, వీహెచ్‌ను సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డీజీపీగా పదవీ విరమణ చేసిన బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమించింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

# కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :** 'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణెళి ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

# యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు.

# క్లిష్టమైన శస్త్రచికిత్సలకు నిలయంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

## ● డి.సి.హెచ్.ఎస్ కార్యాలయం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 30**పెద్దపల్లి పట్టణానికి చెందిన 28 సంవత్సరాల మహిళ గత నెల కాలిన గాయాలతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది వెంటనే స్పందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు, ప్రారంభంగా రెండు రోజుల పాటు ఆసుపత్రిలోనే డా. సాయి ప్రసాద్ మరియు డా. విష్ణు చంద్రిక ఆధ్వర్యంలో చికిత్స అందించారు. తరువాత మెరుగైన ప్లాస్టిక్ సర్జరీ చికిత్స కోసం రోగిని హయ్యర్ సెంటర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం, రోగి కొంత కోలుకున్న తర్వాత తిరిగి పెద్దపల్లి




ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి, గత 15 రోజులుగా నిరంతర వైద్య సేవలు అందించారు. ఈ రోజు ప్లాస్టిక్ సర్జన్ డా. అశోక్ రెడ్డి విజయవంతంగా స్కిన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్స నిర్వహించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ తరహా శస్త్రచికిత్స నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందంలో:
డా. అశోక్ రెడ్డి -- ప్లాస్టిక్ సర్జన్
డా. సాయి ప్రసాద్ -- జనరల్ సర్జన్
డా. స్వాతి -- అనస్థీషియా నిపుణురాలు

ఈ విజయవంతమైన శస్త్రచికిత్సను పురస్కరించుకుని సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ వైద్య బృందాన్ని అభినందించారు. అనంతరం డా. అశోక్ రెడ్డి గారిని ఆసుపత్రి వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు

# అంగన్వాడీ టీచర్లకు 49 స్మార్ట్ ఫోన్ల పంపిణీ -- బాలల భద్రతపై అవగాహన, 9 మందికి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులు

**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 30:**కరకగూడెం మండలంలోని రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు 49 స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్, మాదకద్రవ్యాల నివారణ (స్టే అవే ఫ్రమ్ డ్రగ్స్), సైబర్ నేరాలపై జాగ్రత్తలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు మరియు ఎలొప్మెంట్ కేసుల నివారణ వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బందికి ఈ అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామ స్థాయిలో బాలల అభివృద్ధికి పునాది వంటివని అన్నారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసంతో పాటు వారి భద్రత, సంరక్షణలో అంగన్వాడీ టీచర్ల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన స్మార్ట్ ఫోన్ల ద్వారా పిల్లల వివరాల నమోదు, పోషకాహార పర్యవేక్షణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమాచార ట్రాకింగ్ వంటి సేవలు మరింత సమర్థవంతంగా



నిర్వహించవచ్చని తెలిపారు. యువతలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి ముప్పుగా మారుతోందని, దీనిని అరికట్టేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాల నుండి పిల్లలను రక్షించేందుకు తల్లిదండ్రులు, విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు, ఎలొప్మెంట్ కేసులు ఆందోళనకర విషయాలుగా మారాయని,



వాటి నివారణకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వట్టం కాంతయ్య, ఎంపీడీవో డి.వి. కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్ఫూర్తి, ఆర్ఐ, జీపీఓ, జీపీ సెక్రటరీ, మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎర్ర సురేష్, తొలెం నాగేశ్వరావు, రాందాస్ నాయక్, కృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్ల సీహెచ్‌సీలో ఆరు నెలల్లో 100 శస్త్రచికిత్సలు

## ● స్థానిక గిరిజనులకు వరంగా మారిన ప్రభుత్వాసుపత్రి

**చర్ల/మన ప్రజావాణి (ఏప్రిల్ 30):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిసర ప్రాంతాలకు వైద్య సేవల్లో కీలకమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రి గత ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని సాధించింది. గతంలో చర్ల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ట్యూబెక్టమీ వంటి శస్త్రచికిత్సల కోసం రోగులు 56 కి.మీ దూరంలోని ఏరియా ఆసుపత్రి భద్రాచలం వరకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రోగులపై ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు అధికంగా ఉండేవి. ప్రస్తుతం సిజేరియన్ వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో పాటు అత్యాధునిక టిఫా స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి రావడం గమనార్హం.

భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు సూచన మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ప్రత్యేక దృష్టి సారించి, ఆరు నెలల క్రితం చర్ల ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సమకూర్చారు. అలాగే మాతృ సేవలకు అవసరమైన ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను నియమించారు. దీంతో స్థానికంగా అన్ని వైద్య



సేవలు అందుబాటులోకి వచ్చి గిరిజన ప్రాంతాల ప్రజలకు పెద్ద ఊరట లభించింది.

జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి:
ప్రస్తుతం జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్ చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటీవలే ఒక రేడియాలజిస్ట్ వైద్య నిపుణురాలిని నియమించారు. అలాగే అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు, ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

మరింత విస్తృత సేవల దిశగా కృషి -- డీసీహెచ్ఎస్ డా. రవి బాబు:
డీసీహెచ్ఎస్ డా" రవి బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భద్రాచలం శాసనసభ్యులు డా" తెల్లం వెంకట్రావు మద్దతుతో మరింత విస్తృత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సల మైలురాయి సాధించినందుకు చర్ల ఆసుపత్రి వైద్య బృందం డా"కె.శ్రావణి, డా" కె. శివ రామకృష్ణ ప్రసాద్, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించారు. అవసరమైన మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఓపీ గదుల ఏర్పాటు, పరికరాల మంజూరు చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. చర్లలో నిర్మాణంలో ఉన్న 30 పడకల నూతన భవనం పూర్తయిన తర్వాత మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలమని పేర్కొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు:
చర్ల ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి చిన్న అవసరానికీ భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేకపోవడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణి మహిళలకు చర్ల ఆసుపత్రి ఎంతో అనుకూలంగా మారిందని, దీంతో ఆర్థిక భారం మాత్రమే కాకుండా ప్రయాణ ఇబ్బందులు కూడా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

# పది ఫలితాలలో లిటిల్ ఫ్లవర్ విజయ ఢంకా





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 30:**నిన్న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. నూరు శాతం ఉత్తీర్ణతతో పట్టణంలో సంచలనం సృష్టించారు. ఈ ఫలితాలలో 600 కు 575 మార్కులు సాధించి కుమారి శ్యామకూరి తేజస్విని స్కూల్ టాపర్ గా నిలిచారు. అలాగే 500 పైగా మార్కుకు సాధించిన వారు 42 మంది ఉన్నారు. బి. ఇందులత ( 567), వి.తరుణి ( 567), బి. లిఖిత వర్ష ( 562), కె. కె. అశ్వతి (560), ఎం. డి. మసీహ (558), టి. లెవీ మైకెల్ ( 557), డి. ఉమా మహేశ్వరి (556), ఎల్. రాహుల్ ( 552), షేక్ హుమేరా తబస్సుమ్(551), డి. పావనిశ్రీ( 550), షేక్ నబిహ (549), ఎల్. రూపా రెడ్డి ( 549), నబిలా ఉరూజ్ ( 547), పి . తరుణి ( 546), జి. జీతేష్ ( 544), డి. రిషిక ( 542) ల తో పాటు మిగతా పిల్లలు అందరూ అద్భుతమైన ఫలితాలు సాధించి అందరి మన్ననలను, అభినందనలను పొందారు. ఈ రోజు స్కూల్ ప్రాంగణం లో విజేతలను అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ మాట్లాడుతూ మేము స్కూలు ప్రారంభం నుండియే ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో, అనుభవం మరియు శిక్షణ గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సహకారం తో సకాలంలో సిలబస్ పూర్తి చేసి డిసెంబరు నుండియే పిల్లలకు ఒక వైపు రివిజన్ చేయిస్తూ, మరో వైపు ప్రతిరోజూ పాఠ్యాంశాల వారిగా పరీక్షలు నిర్వహిస్తూ, తదుపరి మార్కులను విశ్లేషణ చేస్తూ, పిల్లలను ప్రభుత్వ వార్షిక పరీక్షలకు సన్నద్ధులను చెయ్యడం వలన ఈ రోజు ఇంత అద్భుతమైన ఫలితాలను సాధించడం జరిగిందని అన్నారు. సూక్ష్మ పరీక్షా విధానం ను మా స్కూల్ లో వర్తింప చేయడం వలన ప్రతి ఒక్క విద్యార్థి సబ్జెక్ట్ పై పూర్తి గ్రిప్ సాధించడం వలన పిల్లలు పరీక్షలను హాయిగా రాసి, మంచి ఫలితాలను సాధించి స్కూలుకు, సబ్జెక్ట్ టీచర్లకు, అలాగే తల్లి దండ్రులకు మంచి పేరు తెచ్చారని, ఇదే విజయ పరంపరను వారి భావి జీవితంలో ఉన్నత తరగతులలో సాధించాలని, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాలని అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్ హెడ్ మాస్టర్ టి. ఎం. సుజయ్ కుమార్ ఐ. ఐ. టి.విభాగాధిపతి యరగాని ప్రసాద్ ప్రైమరీ ఇన్చార్జి రాధిక , పదవ తరగతి సబ్జెక్ట్ నిపుణులు, పాఠశాల అకౌంటెంట్ శ్రీ రేపాల రవి కుమార్ పాల్గొని విజేతలను అభినందించారు.

# పట్టణ పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలి..

- ప్రజల సహకారం తో కాలుష్య రహిత కోదాడ గా తీర్చిదిద్దుతా..
- తడి చెత్త పొడి చెత్త లను వేరు చేసి ఇవ్వాలి..
- పట్టణ పారిశుద్ధ్య నికే తొలి ప్రాధాన్యత..
- మున్సిపల్ పరిధిలోని 3,4 వార్డుల్లో ప్రజా పాలన ప్రగతి..ప్రణాళిక వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు..

**కోదాడ, ఏప్రిల్ 30/ ప్రజావాణి :**కోదాడ పట్టణ పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం కోదాడ మున్సిపల్ పరిధిలోని మూడు , ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన వార్డు సభల్లో ఆమె పాల్గొని మాట్లాడారునాలుగు వార్డుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల సహకారం తో కాలుష్య రహిత కోదాడ గా తీర్చిదిద్దు తామ్ అన్నారు. పట్టణ పారిశుద్ధ్య నికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతి సహ కారం తో పారి శుద్ధ్యం పనులకు నిధులు మంజూరు చేస్తా మన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మునిసిపల్ అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు సాధించాల న్నారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మూడో వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి, 4వ వార్డు కౌన్సిలర్ సుల్తానీ సుజాత రాంబాబు, హాస్టల్ వార్డెన్ రుక్మిణి, వార్డు ప్రజలు, సిబ్బంది ఉన్నారు.



# ఏసీబీ.కి చిక్కిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నరేష్



**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గంఏప్రిల్ 30:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం నడిమిగూడెం గ్రామంలో పనిచేస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్. నరేష్, ఒక పోడు రైతు నుండి రూ.10,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ..అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. సమాచారం ప్రకారం, సంబంధిత పనులు పూర్తి చేయడానికి రైతును బానోత్. నరేష్ డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై బాధితుడు.. ఏసీబీ అధికారులను సంప్రదించడంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం ఉచ్చులో వేసి పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌ను.. ఏసీబీ డి.ఎస్.పి వై. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సిబ్బంది సహకారంతో బానోత్. నరేష్‌ను లంచం స్వీకరిస్తున్న సమయంలోనే అరెస్ట్ చేశారు. అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లాలో అవినీతి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని..ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 30:** గరిడేపల్లి మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామానికి చెందిన ఒగ్గు వెంకన్న (4 వార్డు మెంబెర్) సహకారంతో సర్పంచ్ మచ్చ ముత్తమ్మ వైస్ సర్పంచ్ వెన్న శ్రీనివాస్ రెడ్డి ఏపీఓ ఆర్ సురేష్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ మచ్చ సుధాకర్ ఉపాధి హామీ కూలీలకి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ ఎండ తీవ్రతని గుర్తించి మజ్జిగ పంపిణీ చేయడం వలన కూలీలకు ఎంతో ఉపశమనం ఇస్తుందన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనటం చాలా సంతోషముగా ఉన్నది అని చెపుతూ కూలీలకు మజ్జిగ ఏర్పాటు చేసినందుకు ఒగ్గు వెంకన్నను అభినందించడం జరిగింది అదేవిధముగా కూలీలు పనికి వచ్చేటప్పుడు నెత్తికి టవల్తో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి నలబోలు, మేటు మంద అశోక్, తుంగతుర్తి రాఘవేంద్ర , ఉపాధిహామి కూలీలు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ దంపతులు



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**ముస్తాబాద్ మండలం తూర్కపల్లి గ్రామానికి చెందిన శివ్వని, బాలలింగం ప్రీతి నూతన వధూవరులను వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకలో మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ, దుర్గాప్రసాద్ దంపతులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నూనె దివ్య తిరుపతి

**ప్రజావాణి శాయంపేట :**మండలం లోని మైలారం గ్రామం నందు చలివేంద్రం ప్రారంభించడం జరిగింది వేసవి తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల గ్రామ ప్రజల దృష్టిని మనసులో పెట్టుకొని ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు చల్లని కుండలోని నీటిని అందించడానికి గ్రామ బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగింది. బస్టాండు నుండి వెళ్తున్న పెద్ద కోడెపాక జొగంపల్లి వెళ్ళు ప్రజలకు కొంత చేదోడు వాదోడుగా దాహాన్ని తీర్చే వెసులుబాటు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మసికె కుమార్ వార్డ్ మెంబరు పల్లె బోయిన రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# సిద్దార్థ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం





**చెన్నారావుపేట ఏప్రిల్ 30 ప్రజావాణి :**మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను గురువారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పదో తరగతిలో సాధించిన విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, ఇంటర్మీడియట్‌లోనూ ఇదే పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ?నాంపల్లి అక్షయ, ముద్దనూరు మానస, మేడి సహస్ర,బొజ్జ సహస్ర,కిరణ్మయి,వీరితో పాటు ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో మోతే ఇంద్రసేనారెడ్డి, మేడ్ రమేష్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లభామ తండాలో ఘనంగా వివాహ వేడుక: హాజరైన జక్కా అశోక్



**చెన్నారావుపేట ఏప్రిల్ 30 ప్రజావాణి :**మండలంలోని గొల్లభామ తండాలో గుగులోతు జయంతి – నరసింహాల వివాహ వేడుక గురువారం వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆయన అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహ బంధంతో ఒక్కటవుతున్న వధూవరులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జల్లి సర్పంచ్ ?యాట సుధాకర్,ఉపసర్పంచ్ మెరుగు బాబు,గొల్లభామ తండా మాజీ సర్పంచ్ ?లాలు,?గుగులోతు శ్రీను,?కొర్ర మోహన్,జాటోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపురంలో పౌర హక్కుల పరిరక్షణ కార్యక్రమం



**ఏప్రిల్ 30 ప్రజావాణి చింతలపాలెం :**ఈ రోజు గుడిమల్కాపురం గ్రామం లో జరిగినటు వంటి పౌర హక్కుల పరిరక్షణ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం అనేది కుల వ్యవస్థ ప్రాతిపదికన కొన్ని సామాజిక వర్గాల పట్ల చూపే వివక్షా పూరితమైన మరియు అమానవీయమైన పద్ధతి. దీనిని అస్పృశ్యత అని కూడా అంటారు. తోటి మానవుని తాకడం వల్ల లేదా వారితో కలిసి ఉండటం వల్ల అపవిత్రం అవుతామనే మూఢవిశ్వాసం దీనికి ప్రధాన కారణం. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిషేధించబడింది. దీనిని ఉల్లంఘిస్తే చట్టరీత్య నేరమని చెప్పారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం –1955 ఎస్సీ / ఎస్టి అత్యాచారాల చట్టం – 1989 వంటి కఠినమైన చట్టాలను అమలు చేస్తోంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పొల్నేడు శ్రీనివాసరావు మరియు కార్యదర్శి అనిత మాజీ సర్పంచ్ మల్లెల నాగిరెడ్డి ఆశా వర్కర్లు , గ్రామ సిబ్బంది, గ్రామప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో నరసింహ జయంతి వేడుకలు...

- పలు రకల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి దేవాలయంలో గురువారం రోజు ఉదయం శ్రీ నరసింహ స్వామి జయంతి వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణా చార్యుల దివ్య కరములచే అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా చూడముచ్చటగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించి , విశేషాలంకరణ చేశారు. అనంతరం సుదర్శన నరసింహ హోమం నిర్వహించి దేశశాంతి సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 30:** ఖమ్మం నగరంలోని ధంసలాపురం ఎస్.ఆర్.హోమ్స్ నందు పోలగాని శ్రీనివాస్ రావు దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో ఆర్.టీ.ఏ మెంబర్ గజ్జెల వెంకన్న,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,బాలాజీ నాయక్ బొడ్డు బొందయ్య,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల ఐక్యత కు నాంది పలకాలి

- మే 3న ప్రెస్ క్లబ్ ప్రారంభానికి ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు తరలి రావాలి
- టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ పిలుపు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం మే 3వ తేదీన ఉదయం 10 గంటలకు ఘనంగా ప్రారంభం కానుందని గట్టయ్య సెంటర్ సమీపంలోని మహారాష్ట్ర బ్యాంక్ భవనంలో 2వ అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం జర్నలిస్టులకు ఒక సమగ్ర వేదికగా రూపుదిద్దుకుంటుందని రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయడం, వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ ప్రెస్ క్లబ్ ఏర్పాటైనట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చి పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు ఇది కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ఈ ప్రెస్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించుకునే వేదికగా ఇది నిలిచి, ప్రజా ప్రయోజనాల సాధనలో కీలకంగా మారనుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్, ఖమ్మం జిల్లా యూనియన్ అధ్యక్షులు ఎం.డి. ఫసియుద్దీన్, ఉపాధ్యక్షులు వి.ఆర్.కే రాజు, అవినాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రావెళ్ల రవి కుమార్, జాయింట్ సెక్రటరీ ప్రణీత్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారత్నం పాల్గొన్నారు. జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నరేంద్ర కుమార్, మెంబర్ లోకేష్,తోట మురళి,పాలేరు రామకృష్ణ,వినయ్, ఆర్.కే, ఆనంద్, సాల్మన్ శ్రీనివాసరావు,పి వెంకటేశ్వర్లు తదితర జర్నలిస్టులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మొక్కజొన్న రైతులపై ఛార్జీల భారం తొలగించాలి

- మార్కెట్ బడ్జెట్ నుంచే దాడువాయి హమాలి ఖర్చులు భరించాలి
- ఎంసీపీఐ (యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్



**చెన్నారావుపేట ఏప్రిల్ 30 (ప్రజావాణి) :**మొక్కజొన్న మార్కెట్‌లో రైతులపై వేస్తున్న దాడువాయి, హమాలి ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని ఎంసీపీఐ (యు) పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ?రైతులు ఆర్థిక సంక్షోభంలో ఉన్నారు పెరిగిన పెట్టుబడి ఖర్చులతో రైతులు ఇప్పటికే సతమతమవుతున్నారని, పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించక ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మార్కెట్‌కు పంటను తీసుకొచ్చిన రైతులకు అదనపు భారంగా మారిన అమాలి, దాడువాయి ఛార్జీలను రైతుల నుంచి వసూలు చేయకుండా, మార్కెట్ కమిటీ బడ్జెట్ నుంచే చెల్లించాలని కోరారు. మార్కెట్‌లో కాంటాలను రెగ్యులర్‌గా నిర్వహించి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలనీ రైతులకు అవసరమైన గన్నీ సంచులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి అన్నారు. రైతులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం పడకుండా చూడాలనీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబయ్య, మల్లయ్య, బాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 30సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** డాకూర్ గ్రామంలో హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేస్తున్నాం అన్నారు. ప్రజలు డాక్టర్ సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్లను వాడొద్దుఅని తెలిపారు ఆందోల్ ను హెల్త్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నాం అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఆందోల్ మండలం డాకూర్ గ్రామంలో ధర్మశాస్త్ర ఫౌండేషన్ సహార హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. క్యాన్సర్, డయాలసిస్, గుండె సంబంధ ,ఎన్ సి డి చికిత్స లను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. డాకూర్ గ్రామానికి చెందిన ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వెన్ను, కీళ్ల నొప్పుల కోసం డాక్టరు సూచనలు లేకుండా విరివిగా పెయిన్ కిల్లర్ మందు గోళీలు వాడటం వల్ల మూత్రపిండాల లో సమస్యలు వస్తాయని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సూచనలు, మందుల ప్రీస్క్రిప్షన్ లేకుండా మందు గోలీలు వాడొద్దని సూచించారు. గ్రామ ప్రజలు వైద్య చికిత్సల కోసం దగ్గర్లో ఉన్న జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి, సంగారెడ్డి లోని జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో క్యాన్సర్ నివారణ కోసం సహారా ఆస్పత్రిలో గ్రామానికి చెందిన సాహసం రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక కార్యకర్త డా . ముప్పారం ప్రకాశం ను పరామర్శించడం జరిగిందన్నారు. సామాజిక కార్య కర్త ముప్పారం ప్రకాశం క్యాన్సర్ చికిత్సకు సహారా ఆసుపత్రిలోని వైద్యులు సరైన చికిత్సను అందించడంతో ప్రకాశం త్వరగా కోలుకున్నారన్నారు. డా. ముప్పారపు ప్రకాశం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కు కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ ఉందని తెలిసిన వెంటనే ప్రకాశానికి విలువైన క్యాన్సర్ నివారణకు అవసరమైన మందులను ఉచితంగా అందించి అండగా నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ కు కృతజ్ఞతలు తెలిపారు. సహారా ఆసుపత్రి వారు డాకూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల ఆరోగ్య స్థితిగతులను స్క్రీనింగ్ చేయడాన్ని మంత్రి స్వాగతించారు. ఆశ వర్కర్లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు లో పాల్గొన్న సహారా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది కి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎంహెచ్ఓ వసంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ కార్య కర్తలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.

# పేదింటి ధ్రువతారగా వెలుగొందిన వర్షిత -- పదో తరగతిలో జిల్లా ప్రథమ స్థానం





**కొండాపూర్ ఏప్రిల్ 30 (ప్రజా వాణి):**మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మణ్, మౌనిక దంపతుల పెద్ద కుమార్తె వర్షిత పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో మూడోస్థానం,సంగారెడ్డి జిల్లాలో ప్రథమ స్థానం సాధించింది. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఆమె 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించడం విశేషం. రోజువారీ కూలీలుగా జీవనం సాగిస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న వర్షిత, పట్టుదలతో చదివి ఈ స్థాయి విజయాన్ని అందుకోవడం గ్రామస్థులందరికీ గర్వకారణమైంది. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి జిల్లా స్థాయిలో అగ్రస్థానం దక్కించుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రశంసించారు. ఈ సందర్భంగా వర్షిత మాట్లాడుతూ, “నా విజయానికి ప్రధాన కారణం మా తల్లిదండ్రులు మరియు గురువుల ప్రోత్సాహమే. వారి ఆశీస్సులు లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి స్థానం సంపాదించి మా అమ్మానాన్నలకు తోడుగా నిలుస్తాను” అని తెలిపింది.
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి మాట్లాడుతూ, వర్షిత పాఠశాలలో సత్ప్రవర్తనతో మెలిగి, క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల కృషి కలిసి ఈ విజయాన్ని సాధించాయని అన్నారు. అదేవిధంగా, అదే పాఠశాలకు చెందిన మౌనిక 592 మార్కులు, ధనలక్ష్మి 588 మార్కులు సాధించి పాఠశాలకు గౌరవం తెచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఉపాధ్యాయులు వర్షితను అభినందిస్తూ ఆమె భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆర్టీఏ మెంబర్ వెంకన్న



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 30:**ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకరని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా తో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఆర్.టీ.ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,బొడ్డు బొందయ్య, బాలాజీ నాయక్,పమ్మి అశోక్,మూడుమూంతల గంగారాజు,పంది రాజు తదితరులు పాల్గొన్నారు...

# వెళ్ళిపోతున్న ఆ తరము నుండి నేటి తరము నేర్చుకోకపోతే భవిష్యత్ అంధకారమే?!

- ఒక గొప్ప తరం వెళ్ళిపోతోంది. నేటి తరము ఆలోచన చేయండి...
- గొప్పగా బతికిన వారంత మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక గొప్పతరం కనుమరుగవుతోంది.
- అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం లేకుండా పోతుంది.





**పలాస ప్రజావాణి ప్రతినిధి** గొప్పగా బతికిన వారంతా ఒక్కరిగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక గొప్ప తరము కనుమరుగవుతుంది.. అన్నము తినేముందు ఇతరుల ఆకలి కోసము ఆలోచనా చేసేవారు ఇక లేకుండా పోతున్నారు. ఇరుకు ఇళ్లలో గొప్ప ప్రేమతో బ్రతికిన తరము ,బాధ్యతలు తెలిసిన తరం, నేను అనకుండా మనము అంటూ బ్రతికిన తరము వెళ్లి పోతుంది...ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం.డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం.గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇక లేకుండా పోతున్నారు.ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం.మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. , టీవీలు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. జీపీఎస్ లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం.సాంకేతికత లేకున్నా సుఖ సంతోషాలతో బతికిన తరం రోజు రోజుకు లేకుండా పోయింది.. ఏసీలు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన తరం. ,మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. ఇక లేరు.పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం.రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం.ఏడు ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే – వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం.వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు–తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటి ముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో,జిమ్‌లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం.ఉమ్మడికుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం.నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం.రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం.హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం.బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం.లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం.కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం.ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కుల మతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం.అలాంటి తరంలోని అపురూపమైన గొప్పవ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు.వారిని కోల్పోతుంటే సర్వం



కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే – భవిష్యత్తు అంధకారమే!అందులో ఎలాంటి అతిశయోక్తి లేదనీ వయో వృద్ధులు వాపోతున్నారు...

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ధ్యేయం..

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..





**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 30:**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు.. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామన్నారు.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు..ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కారం లభిస్తుంది అన్నారు..ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

# చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్టు అధారిటీ మెంబర్ వెంకన్న







**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 30:** ఖమ్మం జిల్లా రావాణా శాఖ కార్యాలయం నందు వేసవి తీవ్రత దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ గజ్జెల్లి వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు...ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెజండ్ల సాయి కుమార్,యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,బాలాజీ నాయక్,మూడుమూంతల గంగారాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

- సెంటర్లో అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ ఆరా.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రం లోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో అందిస్తున్న సేవలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డే కేర్ సెంటర్‌లో ప్రస్తుతం ఎంత మంది వయోవృద్ధులు సేవలు పొందుతున్నారనీ అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు , ఆహారం , వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. అలాగే సెంటర్‌లో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారని , ఆరా తీశారు. వృద్ధులు విశ్రాంతి తీసుకునే గదులను కలెక్టర్ పరిశీలించి , పరిశుభ్రత , సౌకర్యాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. వృద్ధులకు సౌకర్య వంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. డే కేర్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ , మెడికల్ సిబ్బందితో మాట్లాడి , వృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలు , చికిత్స విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య సిబ్బంది పాత్ర కీలక మని , వారికి అవసరమైన అన్ని రకాల చికిత్సలు సమయానికి అందించాలని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ జహంగీర్ ని పరామర్శించిన టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర నాయకులు డి. శంకర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామానికి చెందిన నవ తెలంగాణ సీనియర్ , జిల్లా రిపోర్టర్ , టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ తండ్రి కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా , ఆయన కుటుంబాన్ని గురువారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జనం టీవీ అధినేత డి.శంకర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట నవతెలంగాణ ఆలేరు రూరల్ రిపోర్టర్ పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్ , టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్ర క్రాంతి కుమార్ , సి హెచ్.వినయ్ పరమర్శించి జహంగీర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

- జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్





**రాయికల్:ఏప్రిల్ 30 (ప్రజావాణి):**గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామంలో ఖండిత కందకాల పనులు,గ్రామ వననర్సరీ,గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు.పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం కూలీలు పనులు చేసి కనీస వేతనం పొందాలన్నారు.ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం 6 గంటల వరకు పనుల్లోకి వెళ్లాలని కోరారు. కూలీలకు రావలసిన బకాయి వేతనాలు తమ తమ ఖాతాలో జమ కావడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, సర్పంచ్ భారతపు రాజేష్,ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్,రాజేందర్,పంచాయతీ కార్యదర్శి వెంకటాచలం,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమా చెక్కు అందజేత



**రాయికల్ :ఏప్రిల్ 30 (ప్రజావాణి):**రాయికల్ పట్టణానికి చెందిన కటుకం లక్ష్మీకాంతం రాయికల్ గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో నిర్భయ సేవింగ్ ఖాతాను ప్రారంభించారు.ఇటీవలే ప్రమాదవశాత్తు ఖాతాదారుడు మరణించగా మృతుడి భార్య కటుకం మాధురికి ప్రమాద భీమా కింద మంజూరైన ఒక లక్ష రూపాయల చెక్కును గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బింగి చిరంజీవి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ..... మధ్యతరగతి,వ్యాపార ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంక్ వారు ఋణాలు ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు గాయత్రి కో–ఆపరేటివ్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సోమ మధు, సీనియర్ ఆఫీసర్ జి.రాము,జూనియర్ ఆఫీసర్ ఎంఎ అసీవుద్దీన్, గోల్డ్ అప్రైజర్ గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో బొడ్డపాడు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ ...

- అభినందించిన తెలుగు దేశము నేత కిక్కర. డిల్లీరావు





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస మండలం బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులు మంచి రిజల్ట్ తెచ్చారు..గురువారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో పలాస మండలము బొడ్డపాడు జిల్లాషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రతిభ చూపించి మంచి మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు వీర్రాజు తెలిపారు. ఇందులో విజయము పొందిన విద్యార్థులు వివరాలు . మద్దిల చాందిని బొడ్డపాడు (566) మార్కులు, వంకల లక్ష్మిప్రసన్న 564 మార్కులు (మామిడిపల్లి) సార . అక్షిత 563(మామిడి పల్లి) పాతిన మేఘన 562 నీలావతి, జడ్డే పూజ 560(మామిడి పల్లి) మహేష్ మహారణ 560 ( అక్కుపల్లి ) మెత్తం 43 మంది విద్యార్థులకు 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు హెచ్.ఎం, వీర్రాజు ,విద్యాకమిటి చైర్మన్ గర్తము తులసీరావు ,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.విద్యార్థులు ఉత్తీర్ణత పొందేందుకు సహకారం అందించిన హైస్కూల్ ఉపాధ్యాయులకు మండల తెలుగు దేశము పార్టీ నేత కిక్కర. డిల్లీరావు అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తానని గతము లో ఇచ్చిన హామీను అమలు చేస్తానని అన్నారు. ఆగస్టు 15 తేదీన ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తానని స్పష్టము చేశారు...

# శ్రీశైలం మండలం సున్ని పెంట కాలనీలో మెయిన్ బజార్ నందు నీటి కష్టాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 30 (ప్రజావాణి)**శ్రీశైలం మండలం సున్నిపెంట కాలనీలో కొత్తగా రహదారు లు నిర్మిస్తున్న సమయాన నీటి సరఫరా పైపులు తొలగించడంతో నీటికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు, అసలే ఎండాకాలం కొంతమంది వాటర్ ట్యాంకులతో నీటిని తెచ్చుకునే పరిస్థితి, అయితే రహదారుల నిర్మాణం జరుగుతుండటంతో నీటి పైపులు వేయడం ఇబ్బందిగా ఉండటం జరిగింది, అయితే రహదారి నిర్మాణం పూర్తయినందున సున్నిపెంటలోని మెయిన్ బజార్ నందు మంచినీటి సరఫరా పైపులు త్వరితగతిగా వెయ్యాలని, నీటి కనెక్షన్ లేకపోవడంతో రెండు రోజులకు ఒకసారి స్నానం చేసే పరిస్థితి తలెత్తుతుందని వ్యాపారు వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించే విధంగా పైపు నిర్మాణం తక్షణమే చేపట్టాలని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయుల పని తీరు అభినందనీయం




**రాయికల్;ఏప్రిల్ 30 (ప్రజావాణి) :**పదవ తరగతి పరీక్ష ఫలితాల సాధనలో ఉపాధ్యాయుల పని తీరు అభినందనీయమని సర్పంచ్ తలారి నాగమణి అన్నారు.గురువారం రాయికల్ మండలంలోని మైతాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సర్పంచ్ ఘనంగా సన్మానించారు.అందరు విద్యార్థులు పాస్ కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రణయ్, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్యామల,నాయకుడు తలారి రాజేష్,ఉపాధ్యాయులు వేముల మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కంది మండలం ఏర్దనూర్ గ్రామ సర్పంచ్ పంబల్ల జ్యోతి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు D. R హుస్సేన్ Dr. పరుశురాం Ao ఆసియా బేగం ఏ ఈ ఓ సంగీత, పీస్ సుల్తానా అధికారులు పాల్గొని వ్యవసాయంలో మేలుకోవలు, దిగుబడి,గిట్టుబాటు ధరల విషయమై వివరించడం జరిగింది. ప్రత్యామ్నాయ పంటలకు ప్రాథణ్యత ఇవ్వాలని తెల్పడం జరిగింది. యూరియా వాడకం తగ్గించడం, సేంద్రియ వ్యవసాయ ఫై మొగ్గు చూపే విదంగా రైతులను ప్రోత్సహించడం జరిగింది.

## వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల అద్భుత ప్రతిభ







**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్‌లో ఉన్న వివేకానంద విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. అందులో జి. అమూల్య 572/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, వి. సంజన 561 మార్కులు, ఆర్. రుతిక్ 554 మార్కులు, శ్రీష్మశ్రీ 543 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.విద్యార్థుల విజయంపై జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా డీఎస్పీ నాగేంద్రచారి అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇదే తరహా విజయాలను కొనసాగించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించవచ్చని తెలిపారు. పాఠశాల విద్యార్థుల ప్రతిభపై స్థానికులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

## ఆలూరులో ఘనంగా నల్ల పోచమ్మ తల్లి బోనాలు





**రాయికల్; ఏప్రిల్ 30 (ప్రజావాణి) :**రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో గురువారం నల్ల పోచమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను వండి బోనంతో గ్రామ దేవత అయిన నల్ల పోచమ్మ ఆలయానికి డప్పు చప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలు,పశు సంపద,పాడిపంటలు చల్లగా ఉండాలని కుటుంబ సమేతంగా నల్లపోచమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## దొండపాడు లో ఘనంగా గంగమ్మ తల్లి పదో వార్షికోత్సవం



**ఏప్రిల్ 30 ప్రజావాణి చింతలపాలెం :**మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి పదో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు పాల్గొని జలబిందులతో గ్రామంలో మేల తాళాలతో మరియు కోలాట బృందంతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మ వారికి జల బిందెలను సమర్పించారు కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మార్తల సత్యం, వైస్ చైర్మన్ జనగ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేసి వెంకయ్య, 2 వ వార్డ్ మెంబర్ పోటు వీరబాబు, మరియు గంగమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, దాతలు జగన్మోహన్ రెడ్డి, పోటు చిన్న సైదులు, దొంగల వీరబాబు, చెన్నకేశ వెంకయ్య మరియు యాదవ పెద్దలు, యువకులు మరియు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ వేదిపండితులు గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పలాస మున్సిపాలిటీ లో మందులు షాపులే మినీ ఆసుపత్రులు ?...

- మందులు అమ్మేవారే వైద్యులు ...
- డాక్టర్ సీటీ లేకుండా మందులు అమ్మకాలు జరుగుతున్నాయి...
- కొన్న మందులు తో నష్టము జరిగితే బాధ్యత ఎవరిది?!
- డ్రగ్ అండ్ కెమిస్ట్రీ అధికారులు మౌనమెందుకో ...
- ముడుపులు తీసుకుని మౌనంగా ఉన్న అధికారులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మున్సిపాలిటీ లోనీ పట్టణాల్లో కొన్ని మందులు షాపుల్లో కొత్త రకము వైద్యము అందిస్తున్న కొన్ని మెడికల్ షాపుల యాజమానులు... ఇక్కడ మందులు షాపులే మినీ ఆసుపత్రులు మాదిరిగా నడుస్తున్నాయి. ఇక్కడ మందులు అమ్మేవారే వైద్యులు గా చలామణి అవుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా మందులు షాపులు బిజినెస్ సాగుతున్న డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు మౌనం ఎందకో అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..నిజానికి బిఫార్మస్ చేసిన వారే మందులు వినియోదారులకు ఇవ్వాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా పలాస జంట పట్టణాల్లో మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..చాలామంది అద్దెకు లైసెన్స్ లు తీసుకొని మందులు షాపులు రన్ అవుతున్నాయని ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లోనీ మెడికల్ షాపులపై అధికారులు తనిఖీలు చేసి వాస్తవాలు బయటకు తేవాలని వినియాయగ దారులు పేర్కొంటున్నారు...

# దత్తాత్రేయస్వామి వారికి విశేషపూజలు

**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 30 (ప్రజావాణి):**లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (30.04.2026) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా)ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయ స్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే



చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతి స్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# హిందూ ధర్మ రక్షణకై హిందువులు ఏకం కావాలి

- హిందూసేన వ్యవస్థాపకులు,భగవద్గీత ప్రచారకులు పూజ్య శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ జీ.

**రాయికల్; ఏప్రిల్ 30 (ప్రజావాణి):**రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం ఆవరణలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు ఎనగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు, హిందూసేన వ్యవస్థాపకులు పూజ్య శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ జీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ ప్రముఖ్ జిన్న సత్యనారాయణ రెడ్డి, మహిళా వక్త డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మచ్చ జ్యోత్స్న లు ప్రధాన వక్తలుగా హాజరై హిందూ సమాజ ఐక్యతపై పలు కీలక సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువు ఒకే వేదికపైకి రావాలని, హిందూ ధర్మాన్ని పరిరక్షించే వారినే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. హిందుత్వం అనేది కేవలం మతపరమైన భావన కాకుండా,మానవాళి శ్రేయస్సు కోరే ప్రపంచంలోనే శ్రేయస్కరమైన ఉన్నత జీవన విధానమని,దేశభక్తి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని వివరించారు.దేశంలో హిందూ సంఘటన కోసం ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని, వందేళ్లుగా దేశభక్తి, ధర్మపరిరక్షణ,జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తోందని పేర్కొన్నారు. ఇతర సంస్థల, పార్టీల మాదిరిగా సంస్థకు జై, సంస్థలను నడుపుచున్న వారికి జై అంటారని కాని ఆర్.ఎస్.ఎస్ లో మాత్రం వాటికి భిన్నంగా భారత్ మాతాకీ జై అంటారని అన్నారు. ఆర్ఎస్ఎస్ అర్థం కావాలంటే, ఏం చేస్తుందో తెలియాలంటే ఇదొక్క ఉదాహరణ చాలని అన్నారు.పంచపరివర్తన ద్వారా కుటుంబ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని,కుటుంబ విలువలు,సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర నియమాలు, బాధ్యతలను



ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనైక్యత కారణంగా గతంలో దేశం ఎన్నో విభజనలను ఎదుర్కొందని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా హిందువులు ఐక్యంగా ఉండటం అత్యవసరమని అన్నారు. హిందూ అనే పదం ఉత్తమమైన జీవన విధానాన్ని సూచిస్తుందని, వివిధ విశ్వాసాలను కలిగిన విశాల సంస్కృతి హిందూ ధర్మమని వివరించారు.ఈ సందర్భంగా సమాజంలో పెరుగుతున్న కొన్ని సవాళ్లపై కూడా వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు.యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుం డడం, దాని వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబాలు, సమాజంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. అలాగే లవ్ జిహాద్, ప్రేమ పేరుతో జరిగే మోసపూరిత సంబంధాలు, యువతుల భవిష్యత్తునుదెబ్బతీస్తున్నాయని, ప్రాణాంతకంగా మారుతున్నాయని హెచ్చరిస్తూ, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువతలో చైతన్యం పెంచడం, సంస్కార విలువలను బలపరచడం అవసరమని పేర్కొన్నారు.మహిళల పాత్రపై ప్రత్యేకంగా మాట్లాడిన వక్తలు, కుటుంబం నుంచే సంస్కార మార్పు ప్రారంభమవుతుందని, పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం మహిళల బాధ్యత అని తెలిపారు. అమ్మాయిలు ధైర్యంగా ఉండి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే



స్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భగవద్గీత శ్లోకాల పఠనం,సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, వేదపండితులు మునుగోటి భరత్ శర్మ, మునుగోటి సాయి శర్మలు, చెరుకు మహేశ్వర శర్మలు మహిళలచే గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అల్పాహారం, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఏఎస్పై దేవేందర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, కల్లెడ చిన్న ధర్మపురి, కూనారపు అనూష-భూమేష్, తోపారపు ప్రశాంతి -సురేష్, వేముల మౌనిక-రాము, పుర్రె శ్రీధర్, గుడికోట ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, జిల్లా గ్రామ వికాస ప్రముఖ్ తోపారపు రవీందర్,డాక్టర్ రాజరెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, నగర కార్యవాహ్ చెంగలి మహేష్, ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు,కాయితి గంగాధర్, సామల్ల సతీష్,కుర్మ మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్,బోడ్డం మోహన్ రెడ్డి,చంద రమేష్, బస్వరాజ్,మామిడాల లక్ష్మీనారాయణ,గాజెంగి అశోక్, రమేష్, వీరబత్తిని శంకర్,శ్రీగద్దె సుమన్,మంతెన మహేందర్, అధ్యాపకులు, కుల సంఘాల పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, 3200 మంది హిందూ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

- పైవేట్ పాఠశాలలకు గట్టి పోటీ
  మండలంలో 84.9% ఉత్తీర్ణత

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 30** చౌడేపల్లి మండలంలో పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలు సత్తా చాటుతూ ప్రైవేట్ పాఠశాలలకు గట్టి పోటీ ఇచ్చాయి. ఈసారి ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు గణనీయమైన పురోగతి సాధించడం విశేషంగా నిలిచింది.మండలంలో మొత్తం తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రైవేట్ పాఠశాల ఉన్నాయి. ఈ పాఠశాలలన్నింటిలోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చారాలకు చెందిన విద్యార్థి యువతేజ్ 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాల అయిన విజయవాణి ఉన్నత పాఠశాలకు చెందిన రమ్య 588 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.చౌడేపల్లి మరియు మద్రిమాకులపల్లి ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినులు



పూజ, నందినిలు తలా 575 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.పాఠశాల వారీగా ఉత్తీర్ణత శాతాలు కూడా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. మద్రిమాకులపల్లి పాఠశాలలో 71.7%, చౌడేపల్లిలో 76%, మేకలచిన్నేపల్లిలో 92.5%, చారాలలో 84.8%, పుదిపట్లలో 81.3%, పరాకిదొనలో 71.4%, ఏ.కొత్తకోటలో 85.7%, కాటిపేరిలో 84.2% ఉత్తీర్ణత నమోదైంది. ముఖ్యంగా దాదేపల్లి పాఠశాల 100% ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది.

మండలంలోని ఏకైక ప్రైవేట్ పాఠశాల విజయవాణి కూడా 94.6% ఉత్తీర్ణత సాధించింది. మొత్తంగా మండలంలో 84.9% ఉత్తీర్ణత నమోదైనట్లు మండల విద్యాశాఖ అధికారి కేశవ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మెరుగవుతున్నాయని సూచిస్తున్నాయని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి :** ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులుభతరం చేసే విధమంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్ తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగు తుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడుపులోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణ పనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డబీ ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరద అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు







# తప్పుడు వార్త రాసిన తెలంగాణ చరిత్ర పత్రికపై చర్యలు తీసుకోవాలి ఉప సర్పంచ్ తుడుం రాజు

**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని పత్రికా రిపోర్టర్ వాస్తవాలు తెలుసుకొని రాయాలి కానీ అవస్తవాలు రాయొద్దని పత్తిపాక గ్రామ ఉప సర్పంచ్ తుడుం రాజు వార్డు సభ్యులు హెచ్చరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర పిడిఎఫ్ పత్రికలో బుధవారం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ తో కుమ్మక్కు అయినట్టు యజమాన్యం నుండి 50 వేల రూపాయలు తీసుకున్నట్టు తన పత్రికలో తప్పుడు వార్తలు రాయడం జరిగింది. మేము గత రెండు నెలల నుండి క్రషరు డాంబర్ ప్లాంట్ ను మూసివేయాలని నూతనంగా ఏర్పాటు చేయబోతున్న కొత్త క్రషర్ కు హనుమతులు ఇవ్వద్దు అంటూ అధికారుల చుట్టూ తిరుగుతూ గ్రామ ప్రజలకు క్రషర్ ద్వారా ఎంత నష్టపోయమో తెలియపరుస్తూ ఉన్న సమయంలో రాజు అనే వ్యక్తి నిజా నిజాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేస్తూ మా మనోభావాలను దెబ్బతీసే విధంగా వార్త రాసి మమ్మల్ని ప్రజల దృష్టిలో దోషులుగా చూపబడుతూ క్రిషర్ యజమాన్యానికి వత్తాసు పలుకుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు ఇలాంటి వార్తలు రాస్తున్న రాజు పై తెలంగాణ చరిత్ర పిడిఎఫ్ పత్రిక యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నాలికే ప్రతాప్, అంకేశ్వరపు సాయి లక్ష్మి మొగిలి, మహేందర్, ఐరబోయిన స్వప్న రాజు, గడ్డమీది హారతి కరుణాకర్, గజ్జి రాజు, గజ్జి రమేష్, ప్రమీల సారయ్య, తుడుం స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలను రూపొందించి మొబైల్ యాప్ లో ఎంట్రీలు చేయాలి...

- మండల స్పెషల్ అధికారులకు అవగాహన సదస్సు.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30** మండల స్పెషల్ అధికారులు హాస్టల్స్ పర్య వేక్షణ సమయంలో గుర్తించిన సమస్యలను ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో ఎంట్రీలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల స్పెషల్ అధికారులకు నిర్వహించన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల హాస్టళ్లను సందర్శించే సమయంలో విద్యార్థుల నివాస సదుపాయాలు, భోజన నాణ్యత, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పెషల్ అధికారులకు సూచించారు. గుర్తించిన సమస్యలను సంబంధించిన మొబైల్ యాప్లో నమోదు చేయడం ద్వారా సంబంధిత శాఖలకు త్వరితగతిన సమాచారం చేరి, సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ మొబైల్ యాప్ ద్వారా పారదర్శకత పెరగడం తోపాటు పర్యవేక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు యాప్ను సమర్థవంతంగా ఉప యోగించి హాస్టళ్లలో ఉన్న సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.







# సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి...

- అభివృద్ధి పనులలో వేగం పెంచాలి.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30:** జిల్లాలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను సమర్ధవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను కోరారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో సిఎస్ఆర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, పరిశ్రమల ప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన వనరులను విస్తృతంగా వినియోగించు కునే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన ప్రాధాన్య తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరాలు అందించారు. విద్య, వైద్యం ముఖ్య రంగాల్లో సిఎస్ఆర్ నిధులను వినియోగించే అవకాశాలను చర్చించారు. ప్రభుత్వ పథకాలతో పాటు సిఎస్ఆర్ నిధులను అనుసంధానం చేస్తే మరింత ఫలితాలు సాధించ వచ్చని పేర్కొన్నారు. ప్రతి శాఖ తమకు అవసరమైన వాటిని గుర్తించి, స్పష్టమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానిక పరిశ్రమలు, సంస్థలతో సమన్వయం చేసుకుని సిఎస్ఆర్ నిధులను సమీకరించి ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని తెలిపారు. నిధుల విని యోగంలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా విని యోగించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# సైదులు కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన రఘు అన్న

- నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటా పిల్లుట్ల రఘు
- జగదీష్ అన్న సహకారంతో బిఆర్ఎస్ కార్యకర్తల అందరికీ అండగా ఉంటాను - రఘు పిల్లుట్ల
- నియోజకవర్గ కార్యకర్తలందరికీ కలుపుకొని బిఆర్ఎ స్ పార్టీ బలోపేతం చేయడం నా లక్ష్యం - రఘు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 30:** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన ఇటీవల యాక్సిడెంట్లో చనిపోయినటువంటి తెలబాటి సైదులు కుటుంబాన్ని పరామర్శించిన పిల్లుట్ల రఘు అన్న. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం పదివేల రూపాయల అందించడం జరిగింది. ఇప్పటివరకు హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అన్న అంటే పలుకుతూ ప్రతి ఒక్కరికి అండగా ఉన్నాను ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం నాకు చాలా సంతోషంగా ఉంది అయిన నా సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నడుస్తూనే ఉంటాయి ఆపదన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటాను. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం సర్పంచ్ బొల్లెపల్లి రామనాథన్ గౌడ్ పోలంపల్లి ఆనంద్ బాబు మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలలో 10వ తరగతి ఫలితాలు ఘన విజయం




**మన ప్రజావాణి తంబళ్లపల్లి, ఏప్రిల్ 30:** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం చేనేత నగర్లోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చింది. మొత్తం 66 మంది విద్యార్థుల్లో 64 మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం ఫలితంతో తంబళ్లపల్లి మండలంలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజనేయ రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో వి. రాజేష్ 572 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అలాగే 19 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఫలితాల వివరాల్లో భాగంగా 57 మంది ప్రథమ శ్రేణిలో, 6 మంది ద్వితీయ శ్రేణిలో, 1 విద్యార్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను తంబళ్లపల్లి ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, మండల విద్యాశాఖ అధికారులు త్యాగరాజు, సుబ్బరాయుడు తదితరులు అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్తో పాటు ఉపాధ్యాయులను కూడా వారు ప్రశంసించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

- మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్..



**రాయపోల్ ఏప్రిల్ 30.(ప్రజావాణి):** సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నామసని రాజనర్సింలు కుమారుని వివాహం బుధవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని జివిల్ ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. కాగా వివాహ వేడుకలకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ వేరువేరుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాయపోల్ మండల తాజా మాజీ జెడ్పీటిసి సభ్యులు లింగాయపల్లి యాదగిరి. బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ. కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు రాజారాం మధు. బాల్ నర్సయ్య. బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి. చేగుంట మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి. వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవ వేడుకల్లో బిజెపి నాయకుల సందడి



**ప్రజావాణి శాయంపేట :** పరకాల నియోజకవర్గం పరకాల అర్బన్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీమతి శ్రీ గండ్రకోట సమ్మక్క బక్కయ్య యాదవు గార్ల ఏకైక పుత్రుడు శ్రీకాంత్ యాదవ్ - నవ్య యాదవ్. గణేష్ యాదవ్ - వైష్ణవి యాదవ్ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక సమర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, పరకాల మండలఅధ్యక్షులు కసగాని రాజుకుమారు జిల్లా నాయకులు కూతురు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 30 (ప్రజావాణి)** శ్రీశైలందేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (30.04.2026) శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం, ఒంగోలు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మూషిక వాహన, వినాయకకౌత్వం, శివశివ శంకరా, శంభో..శివశంభో, లింగాష్టకం, శివతాండవం, దేవీ స్తుతి, కాలభైరవాష్టకం, శివతాండవం తదితర గీతాలకు లలిత, సిరి, వాసవి, సహస్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడు తున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## నాయిని చెరువు మత్తడినీ సందర్శించిన

● ఇరిగేషన్ డిఈ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఏప్రిల్ 30 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు మత్తడినీ ఇరిగేషన్ డిఈ మున్సిపల్ ఏఈతో కలిసి సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృశ్య జమ్మికుంట పట్టణం నుండి వస్తున్నటువంటి వరదనీరు పట్టణ పరిధిలోని నాయిని చెరువు వద్ద ఉన్నటువంటి చెరువు మత్తడి చేరుకునేసరికి అప్పటికి చెరువు నిండి మత్తడి ప్రవహిస్తున్న సమయంలో వరద నీరుకు అడ్డుగా ప్రవహించడం వల్ల వరద నీరు మత్తడి వైపు నెమ్మదిగా ప్రవహించడం జరుగుతుంది తద్వారా చెరువు సంబంధిత పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గృహ నివాసులకు వరద నీరు ఇబ్బంది కలిగించేలా ఉంటుంది కావున చెరువు మత్తడినీ నీరు వరద నీరు వేరువేరుగా వెళ్ళడం కోసం ఒక రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం సందర్శించడం జరిగింది అని తెలిపారు

## విద్యార్థులను అభినందించిన సర్పంచ్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 30** గరిడేపల్లి మండలం పొనుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 2025-26 SSC ఫలితాల్లో100% ఉతీర్నాత సాదించి, 525/600 మార్కులతో తరగతి మొదటి ర్యాంక్ సాదించిన కుర్రి షారోన్‌గ్రేస్ ను,509/600 మార్కో్ట రెండవ ర్యాంక్ సాధిశీచిన పాస్పులేటి సాత్విక సిరి ని,482/600మార్కో్ట మూడవ ర్యాంక్ సాదించిన నందిపాటి ప్రజ్వల్తేజ్లను పొనుగోడు సర్పంచ్ కటకం వేణు అభినందించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యనుపెంచుకోవాలని సూచిశీచారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కట్ట శ్రీను మైనశీ ప్రభాకర్ నిమ్మల శ్రీనివాస్ పంతంగి శ్రీనివాస్ మన్నెంమణికుమారి దొంతగాని నగేష్ ముత్తినేని కోటేశ్వర రావు కుంటిగోర్ల రాంప్రసాద్ కొండ జ్యోత్ P.కోటేశ్వరరావు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చిన్న కోమటిపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

● ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో







**జమ్మికుంట ఏప్రిల్ 30 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం చిన్న కోమటిపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం రోజు శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయిశ్రీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకంతో పాటు,నవవిధ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి విశేషమైన అలంకరణతో భక్తులకు దివ్యదర్శనం కల్పించి అనంతరం తీర్థ ప్రసాదలను అందజేశారు .ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వీకరించిన అనేకమంది భక్తులు గ్రామస్తులు భారీ ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు

## కేజీబీవీ చింతలపాలెం ఎస్సెస్సీ ఫలితాల్లో 100% విజయం

**ఏప్రిల్ 30 ప్రజావాణి చింతలపాలెం:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) చింతలపాలెం ఎస్సెస్సీ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. మొత్తం 26 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై, అందరూ ఉత్తీర్ణులవడంతో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఈ ఫలితాల్లో ఆరుగురు విద్యార్థినులు 500కి పైగా మార్కులు సాధించడం విశేషం. టాప్ స్కోరర్లలో మువ్వ కావ్య 522 మార్కులతో మొదటి స్థానం, మంగళపల్లి సుస్మిత 518 మార్కులతో రెండో స్థానం సాధించారు. జనిగ మహాలక్ష్మి, చిలక ఆర్చన తలా 512 మార్కులతో మెరుగైన ప్రతిభ కనబరిచారు. మునగ నవ్య 502 మార్కులు, దొంతరబోయిన నవ్య 500 మార్కులు సాధించారు. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించామని ప్రత్యేక అధికారి టి. ప్రసన్న తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

● పాల్గొన్న ఎం పి ఈటెల రాజేందర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





**మేడిపల్లి ఏప్రిల్ 30( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది.శ్రీ త్రిదండి బృందావన రామానుజ జీయర్ స్వామి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటెల రాజేందర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, నాయకులు కొత్త రవి గౌడ్,బందారం శ్రీధర్ గౌడ్, నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏనుగు ప్రతాప్ రెడ్డి,చైర్మన్ దీటి గణేష్,కాలనీ ప్రెసిడెంట్ మేకల శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ కొండ ఐలయ్య యాదవ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రెడ్డి గారి రమేష్ రెడ్డి,మల్లేష్ యాదవ్,పప్పు సత్యనారాయణ,రచ్చ బిక్షపతి,మర్రి విజయ రెడ్డి, కాలనీ భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణపై అవగాహన సదస్సు

● మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్
● మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో,





**జమ్మికుంట ఏప్రిల్ 30 (ప్రజావాణి):**
జమ్మికుంట: మెప్మా ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్ గురువారం 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో, టీఎల్ఎఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కరీంనగర్ పిడి స్వరూప రాణి, మున్సిపల్ చైర్ పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, వ్యాపార సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌ను ప్రాతిపదికగా తీసుకుని వాటిని వర్గీకరిస్తూ, వ్యాపార లావాదేవీలను సులభతరం చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రతి యంఎస్ఎంఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు పొందాలని వారు సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, చిరు వ్యాపారులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో పారదర్శకత, ప్రభుత్వ చేయూత అందాలంటే ప్రతి చిన్న, మధ్య తరహా పరిశ్రమ తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ?ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎంసీ శ్రీవాణి, డీపీఎం సతీష్, ఇంచార్జి టి.ఏం.సి. మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఆర్పీలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలిని మంత్రి వర్గానికి వినతి పత్రం అందజేసిన

● హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
● మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడ్లురి లక్ష్మణ్ కిఅందజేశారు





**జమ్మికుంట ఏప్రిల్ 30 (ప్రజావాణి)**హుజురాబాద్ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలిని మంత్రి వర్గానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడ్లురి లక్ష్మణ్ కిఅందజేశారుహుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ అంశంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరంగా వివరిస్తూ, ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన ప్రమాణాలపై ప్రత్యక్ష ప్రభావం చూపేఅంశమనితెలిపారు గ్రామాలు, పట్టణాలకు సమీపంలో చెత్త నిల్వ చేయడం వల్ల దుర్వాసన,కాలుష్యంపెరగడంభూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల తాగునీటి సమస్యలు తలెత్తడందోమలు, ఈగలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదంపిల్లలు, వృద్ధులు, గర్భిణీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావంపరిసర ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు పడిపోవడం,భూములవిలువతగ్గడంహుజురాబాద్ ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని మంత్రి వర్గానికి ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్.రెడ్డి అడ్లురి లక్ష్మణ్.కిఅందజేశారుహుజురాబాద్ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన తాను ఎప్పుడూ ముందుండి పోరాడుతానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతి ఇంట్లో పెద్దమ్మ తల్లి ఉండాల్సిందే: పులి దేవేందర్ ముదిరాజ్

● ఘనంగా సౌజన్య-ప్రదీప్ ముదిరాజ్‌ల వివాహం
● నూతన వధూవరులను ఆశీర్వదించిన మెపా రాష్ట్ర అధ్యక్షుడు



**చెన్నారావుపేట ఏప్రిల్ 30 (ప్రజావాణి) :**ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి అని, ప్రతి ముదిరాజ్ ఇంట్లో అమ్మవారి చిత్రపటం ఉండాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.?వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన చెట్టబోయిన యశోద-నరసింహస్వామిల కుమార్తె సౌజన్య, ఏనుగల్లు గ్రామానికి చెందిన వాకిటి చంద్రకళ-స్వామిల కుమారుడు ప్రదీప్ ల వివాహం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఈ వివాహ వేడుకకు పులి దేవేందర్ ముదిరాజ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం వారికి పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. యువత ఆర్థికాభివృద్ధి సాధించడానికి చిన్న వయసు నుండే స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రదీప్ ముదిరాజ్ లాంటి యువకులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దండు రాజేందర్, రమేష్, కుక్కల రాంచంద్రు, హంస సుభాష్, ఉప్పరి శ్రవణ్, అఖిల్, రొడ్డ కుమారస్వామి, వీరేంద్రనాథ్, మంద శంకర్ ముదిరాజ్, దండు బిక్షపతి, పున్నం సాంబయ్య, వాకిటి స్వామి, భాషబోయిన జయశంకర్, రాజు, శ్రీనివాస్ ముదిరాజ్ బంధుమిత్రులు తదితరు పాల్గొన్నారు.

# పేరుకే బడిబాట... ఆచరణలో బడలిక!

● ఎండలోనూ ప్రైవేట్ జోరు.. ఏసీల్లో సర్కారీ టీచర్లు బేజారు?
● విద్యార్థులను చేర్పించడంలో అనాసక్తి.. విమర్శల పాలవుతున్న విద్యాశాఖ తీరు




**చెన్నారావుపేట ఏప్రిల్ 30 (ప్రజావాణి) :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలను పెంచేందుకు ప్రభుత్వం ఆర్భాటంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం క్షేత్రస్థాయిలో అభాసుపాలవుతోంది. వేసవి సెలవులు రాగానే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల కోసం వేట మొదలుపెడుతుంటే, ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం ఫోటోల కోసం ఫోజులు ఇవ్వడమే తప్ప, అడ్మిషన్ల పట్ల చిత్తశుద్ధి లేదని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రైవేట్ వేట.. సర్కారీ కోట!**

పరీక్షలు ముగియగానే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అప్రమత్తమవుతున్నాయి. వారి పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు. తమ స్కూల్‌లో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ, విద్యార్థులను చేర్పించుకోవడంలో సఫలీకృతమవుతున్నారు.మరోవైపు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు మాత్రం మాకేంటి? అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు వస్తే మాకేంటి.. రాకపోతే మాకేంటి? ఒకటో తారీఖు రాగానే జీతం ఖాతాలో పడుతుంది కదా!అనే నిర్లక్ష్యంతో వేసవి సెలవులను ఏసీ గదులకే పరిమితం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఫోటోలకే పరిమితమైన బడిబాట!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం బడిబాట నిర్వహించి, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని చేర్పించాల్సి ఉంది. కానీ, చాలా చోట్ల ఇది కేవలం ఒకటి రెండు ఫోటోలకే పరిమితమవుతోంది. పై అధికారులకు నివేదికలు పంపేందుకు, పత్రికల్లో వార్తల కోసమే ప్రచారం నిర్వహిస్తున్నారే తప్ప, తల్లిదండ్రులను మోటివేట్ చేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. తమ విద్యాబోధనపై తమకే నమ్మకం లేనట్లుగా కొందరు టీచర్లు ప్రవర్తించడం గమనార్హం.

**కలెక్టర్ గారు స్పందిస్తారా?**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నప్పటికీ, అడ్మిషన్లు ఎందుకు పెరగడం లేదనే అంశంపై విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం కాగితాల మీద లెక్కలు చూపించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అడుగులు పడతాయో లేదో వేచి చూడాలి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అండగా నిలిచిన ప్రజా దర్బార్

- 24 గంటల్లో వివాహ ధ్రువీకరణ అందించిన తహసిల్దార్ ఎంపీడీవో లు
- మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు అమ్మగూడెంలో అందజేత
- అమ్మగూడెం అభివృద్ధికి పొంగులేటి కృషి అభినందనీయం
- గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వేణు





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 30:**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్లి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నే లకొండపల్లి మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామపంచాయతీలో ప్రజా దర్బార్ దరఖాస్తుకు తహసీల్దార్ రాంప్రసాద్ ఎంపీడీవో ఎం ఎర్రయ్య గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వేణు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అమ్మగూడెం గ్రామంలో వివాహం అయిన కొత్త ఉదయ్ మమత దంపతులకు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని ఎంపీడీవో తాహసిల్దార్ గ్రామ సర్పంచ్ లు గురువారం అమ్మగూడెం గ్రామంలో నూతన దంపతులను ఆశీర్వదించి అనంతరం వివాహ ధ్రువీకరణ పత్రం అందించారు దీంతో దంపతులతో పాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వేణు మాట్లాడుతూ పాలేరు సమగ్ర అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రధానంగా గ్రామ అభివృద్ధికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి అభినందనీయమని అన్నారు. అమ్మ గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శరవేగంగా నిర్మాణం జరిగి గ్రామానికి చెందిన బిక్కసాని పద్మ (భర్త )నరసింహారావు గృహప్రవేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే చొరవ తో చిన్నారికి పునర్జన్మ





**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, ఏప్రిల్ 30:** గుండె సంబంధిత వ్యాధి తో బాధపడుతున్న మొద్దులగూడెం గ్రామానికి చెందిన మల్కాపురం నాగులు మనవరాలు జ్యోత్స్న చిన్న వయసులోనే గుండె సమస్య తో బాధపడుతుంది.తన పేదరికం వలన సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతూ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ని గండుగులపల్లి లోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి చిన్నారి గుండె జబ్బు గురించి వివరించిన వెంటనే స్పందించి అధైర్య పడవద్దని పాప ఆరోగ్యం బాధ్యత తీసుకుంటాను అని చెప్పి మాట ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయలు ఎల్ ఓ సి ఇప్పించి వారం రోజుల్లో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో హార్ట్ సర్జరీ చేయించి చిన్నారి జీవితంలో వెలుగులు నింపటం జరిగింది.మెరుగైన వైద్యం అందించి తమ బిడ్డను కాపాడిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

# సర్కారు పిల్లలు... చదువుల మల్లెలు

- పదవ తరగతిలో 99 శాతం ఫలితాలు...
- ప్రైవేటు పాఠశాలతో పోటీపడిన మేడిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు..
- ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి,నగదు బహుమతి అందించిన మాజీ ల కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





**మేడిపల్లి ఏప్రిల్ 30( మన ప్రజావాణి)** సర్కారు బడిలో చదివే పిల్లలు అంటే సహజంగా చిన్నచూపు ఉంటుంది.ఆశించిన ఫలితాలు సాధించలేరనే అపోహ ఉంటుంది.కాని ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ విజయమే లక్ష్యంగా సాధన చేసిన మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 99 శాతం ఫలితాలను సాధించారని మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు.గురువారం మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించి.పదవ తరగతి విడుదలైన ఫలితాల్లో పాఠశాల 99% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం.మొత్తం విద్యార్థులు 72 మంది విద్యార్థుల్లో 71 మంది ఉత్తీర్ణులు కావడం విశేషం.

ఈ సందర్భంగా 500 పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎం. చందన (556), ఆయేషా సిద్ధిఖ్ (540), డి. గణేష్ (521), వై. రోహిత (518), బి. గుణశేఖర్ (518), కె. మహేశ్వరి (515), బి. ప్రియాంక (515), పి. వినీత (512), టీ. నందిని (509), జి. మహేశ్వరి (508), వి. జాహ్నవి (507), కె. కార్తిక్ (505), బి. ప్రభాస్ (505), ఎం. హర్షిణి (504), కె. శ్రీవల్లి (503) ఉత్తమ ప్రతిభ కనబరిచారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నగదు బహుమతులు అందజేసి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యా వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి జీతాలను అందజేశారు. విద్యా వ్యవస్థ పట్ల తన అంకితభావాన్ని చాటిచెప్పారు.ఈ విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులను కూడా శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# సులబ్ కాంప్లెక్స్ కు మరమ్మత్తులు చేసి పునః ప్రారంభించాలి

- దొరల బంగ్లాల ప్రజల, వ్యాపారస్తుల వినతి





**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 30:** మందమర్రి పట్టణంలోని స్థానిక మూడవ జూన్ దొరల బంగ్లాల ప్రాంతంలో గత 20 సంవత్సరాల నుండి సులబ్ కాంప్లెక్స్ ను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుంది. అలాంటి సులబ్ కాంప్లెక్స్ ఇటీవల ఆరు నెలల క్రితం నుండి కృంగిపోయి మరమ్మత్తులు లేక సులబ్ కాంప్లెక్స్ కుంటుపడింది. సులబ్ కాంప్లెక్స్ లేక అక్కడి ప్రజలకు, వ్యాపారస్తులకు అదేవిధంగా ఈ ప్రాంతం లో బస్టాప్ ఉన్నందువల్ల ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు తెలియజేస్తున్నారు. ఇకనైనా సింగరేణి యాజమాన్యం, మందమర్రి ఏరియా జిఎం చొరవ చూపి త్వరితగతిన సులబ్ కాంప్లెక్స్ కు మరమ్మత్తులు చేయించి పునః ప్రారంభించవలసిందిగా అక్కడి ప్రజానికం, వ్యాపారస్తుల సంఘం, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**చెన్నారావుపేట ఏప్రిల్ 30 (ప్రజావాణి)**మండలంలోని ఖాదర్‌పేట గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లికొండ గ్రామానికి చెందిన గుగులోత్ రమేష్ తన బంధువులు నర్సంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించేందుకు వెళ్లారు.?తిరిగి గ్రామానికి వస్తుండగా ఖాదర్‌పేట శివారులోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన బాటసారులు వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది ఈఎంటీ రాహుల్, పైలెట్ నాగరాజు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం బాధితుడిని మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో తవణంపల్లి మండలం 73%







**తవణంపల్లి ఏప్రిల్ 30 ప్రజావాణి:** ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో తవణంపల్లి మండలం 73% ఉత్తీర్ణత సాధించిందని మండల విద్యాశాఖ అధికారులు హేమలత, మరియు మోహన్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 6 మరియు ప్రైవేటు పాఠశాలలు 2 ఉండగా ఈ పాఠశాలల నందు మొత్తం 330 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా వాటిలో 240 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. అనంతరం తవణంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల 63%, అరగొండ బాలుర పాఠశాల 43%, బాలికల పాఠశాల 70%, వెంగంపల్లి జడ్పీహెచ్ఎస్ 56%, తొడతర జడ్పీహెచ్ఎస్ 65%, కృష్ణాపురం జడ్పీహెచ్ఎస్ 43% ఉత్తీర్ణత సాధించాయని ఆమె వెల్లడించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి తిరువైష్ణవి 556 మార్కుల సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం నిలిచిందని, అలాగే తొడతర జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి ఢిల్లీ ప్రసన్న 554 మార్కులు, తవణంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వర్షిని 541 మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందడం జరిగింది. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మరియు విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఎంఈవోలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణలు



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 30 :**ఆళ్లపల్లి: మండల నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు ITDA భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆళ్లపల్లి ఎంపీడీవో డి శ్రీను గురువారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టైలరింగ్, బ్యూటీ థెరపిస్ట్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, కంప్యూటర్ అసిస్టెంట్ (IT హెల్ప్‌డెస్క్ అటెండెంట్) వంటి కోర్సులు అందుబాటులో ఉంటాయి. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు. శిక్షణ కాలం 2 నుండి 3 నెలల పాటు కొనసాగుతుంది.శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం సౌకర్యాలతో పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో భద్రాచలం యువ శిక్షణ కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల చివరి తేదీ మే 2, 2026గా నిర్ణయించారు.

# చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని పాత్రధారులకు సన్మానం చేసిన

- బీజేపీ రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 30**కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్‌పేట గ్రామంలో నిర్వహించిన చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చిరుతల రామాయణం పాత్రధారులను సన్మానించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి జోష్నా శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రావణి -- శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ దొమ్మటి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బొజ్జం శ్రీనివాస్, చిరుతల రామాయణం గురువు కట్టెకొల అశోక్ కుమార్ పాల్గొన్నారు.అలాగే బీజేపీ నాయకులు ఓరుపుల శ్రీనివాస్, చొప్పరి కుమార్, పురేళ్ళ దిలీప్, తిప్పని నరేష్, గడ్డం అనిల్, తోట రవి, సంగ గట్టయ్య, నెట్టేట్ల శ్రీనివాస్ తదితరులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మరియు భక్తులు హాజరయ్యారు

# ఉపాధి పనులను సందర్శించిన మండల ఎంపీడీవో.......



**ప్రజావాణి ఏప్రిల్ 30:**మోతే మండలం మామిళ్ళగూడెం గ్రామంలో ఉపాధి పనులను ఆకస్మికంగా మండల ఎంపీడీవో టి.ఆంజనేయులు గారు సందర్శించి నారు. వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి వ్యక్తి ఉదయాన్నే ఫీల్డు మీదకు రావాలని కోరారు.... పని ప్రదేశంలో తప్పకుండా టెంట్ ఏర్పాటు చెయ్యాలని మంచి నీటి సదుపాయాలు చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య కు సూచించినారు.ఇ.సి శ్రీహరి గారు మాట్లాడుతూ ఒక వ్యక్తి ఒక రోజు కి 3 మీటర్ల పొడవు ,2 మీటర్ల వెడల్పు,1 ఫీట్ లోతు ఈ కొలతలు ప్రకారం పని చేస్తేనే రోజుకి 307 రూ॥ ఖాతాలో జమఅవుతాయని అల చేయని యడల తక్కువ జమ అవుతావి అని వివరించి నాడు....ఇట్టి కార్య క్రమంలో గ్రామ కార్యదర్శి దేవేందర్ గారు, టి. ఏ. సురేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ జి.లింగయ్య, మెట్ మధు,ఎల్లారెడ్డి,వెంకటరెడ్డి,రామచంద్రారెడ్డి మరియు ఉపాధి కూలీలు తది తరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటరూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పులి వెంకట్



**జమ్మికుంట ఏప్రిల్ 30 (ప్రజావాణి):** జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని తెలిపారుప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. స్థానిక అధికారులు, పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## జనాభా గణన శిక్షణ కేంద్రాల పరిశీలన

- ముఖ్య అతిథులుగా ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్







**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 30:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో గురువారం రోజున జనాభా గణన శిక్షణ కేంద్రాల పరిశీలన నిర్వహించారు. మందమర్రి మోడల్ స్కూల్, కార్మెల్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న జనాభా గణన శిక్షణ కేంద్రాలను పరిశీలించి, పలు సూచనలు చేసిన ముఖ్య అతిథులు మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్, సూపర్వైజర్లకు రాష్ట్ర ప్రభుత్వ పరిశీలకులు కృష్ణయ్య పర్యవేక్షణలో సూచనలు, సలహాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా శుద్ధికి బి ఏల్ ఏ లే కీలకం -- సర్ పై పెద్దపల్లిలో

- బీఆర్ఎస్ బి ఏల్ ఏ లకు అవగాహన సదస్సు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 30**పెద్దపల్లి నియోజకవర్గంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టబోయే సర్ (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ ) కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం బూత్ లెవల్ ఏజెంట్స్ బి ఏల్ ఏ కు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని పెంపొందించడంలో సర్ ప్రక్రియ అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం, డూప్లికేట్ లేదా అనర్హుల పేర్లను తొలగించడం, చిరునామా మార్పులు మరియు ఇతర వివరాలను సక్రమంగా నవీకరించడం వంటి బాధ్యతలను బి ఏల్ ఏ లు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

శిక్షణ శిబిరంలో భాగంగా:

కొత్త ఓటర్ల నమోదు కోసం ఫార్మ్ -6

పేర్ల తొలగింపుకు Form -7

వివరాల సవరణలకు Form -8

వినియోగ విధానం, ఓటరు జాబితాలో మార్పులు--చేర్పుల ప్రక్రియ, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల దాఖలు విధానం, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించడం, వలస వెళ్లిన వారి వివరాలను నవీకరించడం వంటి అంశాల్లో చురుకుగా పనిచేయాలని బి ఏల్ ఏ లకు సూచించారు. రాబోయే సర్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు ఈ శిక్షణ శిబిరం ద్వారా అందించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ మండల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బి ఏల్ ఏ లు పాల్గొన్నారు.

## మే 3న జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి
- 2762 మంది విద్యార్థులకు 7 పరీక్షా కేంద్రాలు సిద్ధం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:**వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 3న నిర్వహించనున్న నీట్ యూజీ ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాంబరాజు తో కలిసి కలెక్టరేట్‌లో నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 3న నిర్వహించే నీట్ యూజీ పరీక్షకు మొత్తం 2,762 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు



ముందే అన్ని కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మే 3న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 1-30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. విద్యార్థులు 1-40 గంటల లోపు తమ డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ID కార్డ్ పరిశీలన) పూర్తి చేసుకుని పరీక్షా మందిరంలో ప్రవేశించాలని సూచించారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు. విద్యార్థులు నిషేధిత వస్తువులు, స్మార్ట్ వాచ్‌లు, ఆభరణాలు ధరించకూడదని, ఫుల్ హ్యాండ్స్ షర్టులు ధరించరాదని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, 1 పోస్ట్‌కార్డ్ సైజు ఫోటో, సరైన గుర్తింపు కార్డు తీసుకుని రావాలని తెలిపారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మిటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి హౌజింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫినిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు.





2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని హౌజింగ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిర్మాణం పూర్తయిన బి హెచ్ కె ఇళ్లు వెంటనే కేటాయించాలి

- ప్రెస్ సభ్యులకు ఇచ్చిన పట్టా భూములు వెంటనే మంజూరు చేయాలి
- జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో పేదలకు పట్టాలు వెంటనే ఇవ్వాలి
- హుజురాబాద్‌లో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలి
- ఇందిరమ్మ ఇళ్లు, 2 బీబీహెచ్ కె గృహాల్లో ఎమ్మెల్యేకు 100% ప్రాధాన్యత ఇవ్వాలి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట ఏప్రిల్ 30( ప్రజావాణి):**హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ హాల్‌లో జరిగిన ఇందిరమ్మ ఇళ్లు, 2 బీబీహెచ్ కే గృహాలు రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు హాజరైన ఈ సమావేశంలో ఆయన పలు కీలక సమస్యలనుప్రస్తావించారుగృహాల కేటాయింపు పైఎమ్మెల్యే మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ధర్మారం, జమ్మికుంట టౌన్, ఇల్లంతకుంట మండలంలోని బూజునూర్ కమలాపూర్ మండలంలోనికమలాపూర్. గూడూరు మర్రిపెల్లి గూడెం గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన 2 బీహెచ్ కేఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారుఅలాగే వీణవంక మండలంలోని కోర్కల్ మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో సిద్ధంగా ఉన్న ఇళ్లను ఆలస్యం చేయకుండా పంపిణీ చేయాలని కోరారుఇంకా పలు గ్రామాల్లో చిన్నకోమటిపల్లి పోతిరెడ్డిపేట జమ్మికుంట పట్టణం విలాసాగర్ లో ఆగిపోయిన 2 బీ హెచ్ కె గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి పేదలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారుపట్టాలు రెవెన్యూ సమస్యలుహుజురాబాద్ పట్టణంలో ప్రెస్ సభ్యులకు ఇచ్చిన పట్టాలను నిలిపివేయడం అన్యాయమని పేర్కొంటూ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారుజమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో పేదలకు ఇచ్చిన పట్టాలను వెంటనే ఇవ్వాలి అని డిమాండ్ చేసారు వీణవంక గ్రామం లోని సమ్మక్క సారలమ్మ జాతర భూమి వెంటనే దేవాదాయ శాఖకు ఇవ్వాలి అని కోరారు డంపింగ్ యార్డ్ పై వినతి హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని మంత్రి వర్గానికి వినతి పత్రం అంద జేశారు. ఇందులో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులకు వినతి చేశారుఇల్లంతకుంట మండలం లో రెవెన్యూ బిల్డింగ్ ఇల్లంతకుంట మండలం లో ఎం ఆర్ ఓ ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లేదు అని వెంటనే మంజూరు చెయ్యాలి అని కోరారువీణవంక మండలం లో కాల్వల








ప్రాజెక్టు వీణవంక గ్రామంలో కాల్వల ప్రాజెక్టు తెగి పోవడం వాళ్ళ 8000ఎకరాలకు రైతులకు ఇబ్బంది కలుగు తుంది అని తాగునీటి సమస్య కలుగుతుంది అని 70కోట్ల తో డి ఆర్ పి ఉంది అని వెంటనే పూర్తి చెయ్యాలి కోరారు ఇతర అంశాలునియోజక వర్గంలో దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని కూడా ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు సంబంధిత శాఖ మంత్రి హామీఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఇందిరమ్మ ఇళ్లు 2 బీహెచ్ కే గృహాల్లో ఎమ్మెల్యే సూచనలకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు

# బుమ్రా కూడా మనిషే.. మరమనిషి కాదు

● ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ కీరన్ పోలార్డ్



పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఆ జట్టు మేనేజ్‌మెంట్ అండగా నిలిచింది. బుమ్రా కూడా మనిషేనని, ఫామ్ కోల్పోవడం సహజమేనని ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ కీరన్ పోలార్డ్ అన్నాడు. అతనికి ముంబై ఇండియన్స్ అండగా ఉంటుందని స్పష్టం చేశాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క వికెట్ తీయకుండా 54 పరుగులు సమర్పించుకున్నాడు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా రెండు వికెట్లు మాత్రమే తీసాడు. బుమ్రా ఐపీఎల్ కెరీర్‌లోనే ఈ సీజన్ అతనికి వరస్ట్‌గా మారిపోయింది. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కీరన్ పొలార్డ్.. బుమ్రా వైఫల్యం గురించి మాట్లాడాడు. 'ఏ ఆటగాడైనా సరైన ప్రదర్శన చేయలేకపోతే.. వెంటనే ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పరిశీలిస్తుంటాం. సదరు ఆటగాడు ఎందుకు ఆడలేకపోతున్నాడనే దానిపై చర్చలు పెడుతుంటాం. ఇలాంటి వాటి నుంచి జస్‌ప్రీత్ బుమ్రా మినహాయింపేమీ కాదు. గత కొన్నేళ్లుగా అతను ఎలాంటి ప్రదర్శన కనబర్చాడో మనం చూశాం. బుమ్రా కూడా మనిషే కదా.. అతను కూడా తప్పులు చేస్తాడు. కాలం కలిసి రానప్పుడు గతంలో చేసిన మంచిని గుర్తు చేసుకోవాలి. బుమ్రా తన స్థాయికి తగ్గట్లు రాణించ లేకపోయాడు. అయినా.. ఇప్పటికీ అతను వరల్డ్ నంబర్‌వన్ బౌలర్. అలానే మా ముంబై ఇండియన్స్‌కు కీలక బౌలర్.

# అగ్రస్థానంపై కన్నేసిన ఆర్సీబీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేదికగా నేడు మరో రసవత్తపోరుకు రంగం సిద్ధమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టుతో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆర్సీబీ చూస్తుండగా.. మరో విజయాన్ని తమ ఖాతాలో వేసుకోని ప్లేఆఫ్స్‌కు మార్గం సుగమం చేసుకోవాలని గుజరాత్ జట్టు ప్లాన్ చేస్తోంది. ఐపీఎల్ పాయింట్ల పట్టిక ప్రకారం.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 6 గెలిచింది. ం1.919 నెట్ రన్ రేట్‌తో టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ఒకవేళ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో గెలిస్తే.. ఆర్సీబీ అగ్రస్థానానికి చేరుతుంది. ఆర్సీబీ ఆడిన గత 5 మ్యాచ్‌లను పరిశీలిస్తే 4 విజయాలు ఉండడం విశేషం. అలాగే శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్ జట్టు ఆడిన 8 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌ల్లో విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో -0.475 నెట్ రన్ రేట్‌తో 5వ స్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గురువారం అనగా ఏప్రిల్ 30న, భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు జరుగుతుంది. టాస్ రాత్రి 7 గంటలకు ఉంటుంది. ఈ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ లేదా జియో హాట్‌స్టార్ వేదికలా ప్రత్యక్ష ప్రసారం చూడవచ్చు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు 7 సార్లు తలపడ్డారు. అందులో ఆర్సీబీ 4 మ్యాచ్‌ల్లో గెలుపొందగా.. గుజరాత్ టైటాన్స్ 3 మ్యాచ్‌ల్లో నెగ్గింది. దీన్ని బట్టి పరిశీలిస్తే గుజరాత్‌పై ఆర్సీబీ పైచేయిగా ఉంది. అయితే నేడు జరిగే మ్యాచ్‌లో ఏం జరుగుతుందో చూడాలి. ఈ రెండు టీమ్స్ కలిసి ఏప్రిల్ 24న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో తలపడ్డారు. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో గెలిచింది. జీటీ 205/3 స్కోరు చేసింది. ఇప్పుడు లీగ్ దశలో మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ సెంచరీ సాధించగా, శుభ్‌మన్ గిల్ 32 పరుగులు చేశాడు. ఆర్సీబీ లక్ష్యాన్ని ఛేదించి, 206/5 స్కోరుతో ముగించింది. విరాట్ కోహ్లీ 81 పరుగులు చేయగా, దేవదత్ పడిక్కల్ 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో టోర్నీలో అత్యధిక పరుగులు రాబట్టి విరాట్ కోహ్లీ ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్నాడు. అలాగే గుజరాత్ టైటాన్స్ జట్టుపై అతని సగటు 60కి పైగా ఉంది. అలాగే అత్యధిక పరుగులు సాధించిన వారిలో





# ఐపీఎల్‌లో దుమ్మురేపుతున్న సన్‌రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తూ.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తుంది. వరుసగా 5 విజయాలతో అదరగొట్టింది ఎస్‌ఆర్‌హెచ్ టీమ్. కేవలం మ్యాచ్‌ల్లో విజయాలతోనే కాకుండా.. వ్యక్తిగత అవార్డుల పరంగా కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆధిపత్యం చాటుతోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ రేసుల్లో టాప్‌లో సన్‌రైజర్స్ నిలిచింది. బ్యాటింగ్ విభాగంలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 209.35 స్ట్రైక్ రేట్ తో 425 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు మంచి ఆరంభాలు అందిస్తున్నాడు. ఇక అభిషేక్ శర్మకు తోడుగా కాటేరమ్మ కొడుకు హెన్రిచ్ క్లాసెన్ కూడా సూపర్ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. క్లాసెన్ కూడా 414 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతూ ఉన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో మిడిల్ ఓవర్లలో జట్టుకు స్థిరత్వాన్ని అందిస్తూ భారీ స్కోర్లను అందిస్తున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో ఇషాన్ మలింగా కళ్లు చెదిరే ప్రదర్శనతో పర్పుల్ క్యాప్ రేస్‌లో మొదటి స్థానానికి దూసుకొచ్చాడు. 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్‌లో నిలిచాడు. అతని బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. డెత్ ఓవర్లలో మలింగ వేసే యార్కర్లు, వేరియేషన్స్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాయి. అలాగే బౌలింగ్‌లో ఇషాన్ మలింగా తర్వాత భువనేశ్వర్ కుమార్, జోఫ్రా ఆర్చర్‌లు కూడా వికెట్ల వేటలో దూసుకొస్తున్నారు.

# సూర్య ఆటపై మండిపడుతున్న అభిమానులు



2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ముఖ్యంగా ఆ జట్టు స్టార్ ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లోనూ ఇదే పరిస్థితి. ఐదు పరుగులే చేసి పెవిలియన్ బాట పట్టాడు. ఈ సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లు ముగిసినా సూర్య నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. దీంతో "స్కై"పై అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. అతడి కెరీర్ ముగిసినట్లేనా అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.ఈ సీజన్‌లో సూర్యకుమార్ పూర్తిగా ఫామ్ కోల్పోయాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 20.25 సగటున 162 పరుగులు మాత్రమే చేశాడు. సగటు మరీ దారుణంగా ఉంది. స్ట్రైక్ రేట్ 140.87 నమోదైంది. అయితే మిడిలార్డర్‌లో బాగా ఆడతాడనుకున్న స్కై ఈ సీజన్‌లో సత్తా చాటలేకపోతున్నాడు. చివరి ఆరు ఇన్నింగ్స్‌లో సూర్య వరుసగా 6, 33, 0, 15, 36, 5 స్కోర్లు చేశాడు. అప్పుడప్పుడు మెరిసినా, ఈ సీజన్‌లో గేమ్‌ఛేంజర్ లాంటి ఆట మాత్రం ఆడలేకపోయాడు. ముంబయి ఇండియన్స్ మిడిల్ ఆర్డర్‌కు సూర్యకుమార్ ఎంతో కీలకం. ఓపెనర్లు కష్టపడుతున్న సమయంలో బాధ్యత తీసుకోవాల్సిన అతడు తరచూ నిరాశ పరుస్తున్నాడు.సూర్యకుమార్ ఫామ్ విఫలమవుతుండటంపై సోషల్‌మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. గతంలోలాగా సూర్య ఎందుకు ఆడలేకపోతున్నాడని, అతడి పేలవ ప్రదర్శన వల్ల టీమ్ నుంచి వైదొలగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందా అంటూ కామెంట్లు పెడుతున్నారు. కీలక మ్యాచ్‌లలో రాణించలేకపోతున్నాడని అంటున్నారు. సూర్యకుమార్ ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్లలో ఒకడు. 'సూర్య కంప్లీట్‌గా ఫామ్ కోల్పోయాడు. అసలు అతడు టచ్‌లోనే లేడు. ఇలాంటి వ్యక్తి టీమ్‌ఇండియాకు ఎలా నాయకత్వం వహిస్తున్నాడో అర్థం కావట్లేదు. కెప్టెన్ అనేవాడు ముందుండి జట్టును నడిపించాలి. కానీ అతడు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇది ఇలాగే కొనసాగితే అతడు అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. కెప్టెన్సీ అనేది ప్రదర్శన ఆధారంగా వస్తుంది' అని ఓ నెటిజన్ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. అలాగే 2024 సౌతాఫ్రికాతో సిరీస్ నుంచే సూర్య ఫామ్‌లో లేడని, అతడు 2025 ఆసియా కప్‌లోనూ విఫలమయ్యాడని మరో నెటిజన్ పోస్టు చేశాడు. టీ20 వరల్డ్‌కప్‌లోనూ సూర్య ఒక్క మ్యాచ్‌లో మాత్రమే రాణించాడని రాసుకొచ్చాడు. సూర్య కెరీర్ దాదాపు ముగిసినట్లే! 2028 టీ20 వరల్డ్‌కప్ కోసం టీమ్‌ఇండియా ఇప్పట్నుంచే కొత్త కెప్టెన్‌ను నియమించి ప్రిపరేషన్ ప్రారంభించాలని మరో యూజర్ అన్నాడు. అయితే మరికొంత మంది మాత్రం సూర్యకు మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం సూర్యకు బ్యాడ్ ఫేజ్ నడుస్తుందని, కొంత ఓపిక పడితే అతడు సెట్ అవుతాడని భారీ ఇన్నింగ్స్‌తో కమ్‌బ్యాక్ అయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు. అయితే సూర్య ఇప్పటికైనా ఫామ్ అందుకొని పరుగులు సాధించాల్సిన అవసరం ఉంది. లేదంటే టీమ్‌ఇండియాలో అతడి స్థానం కూడా గల్లంతయ్యే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుత ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్య లాంటి కుర్రాళ్లు రాణిస్తుండడం, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఆకట్టుకుంటుండంతో జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ ఏర్పడుతుంది. అందుకే 35ఏళ్ల సూర్యను టీ20



# నా సక్సెస్ సీక్రెట్ ఇదే!

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న అభిషేక్, తన అద్భుతమైన ఫామ్ వెనుక ఉన్న అసలు కారణాన్ని వెల్లడించాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు, తన టీమ్ మేట్ ట్రావిస్ హెడ్ ప్రభావం తన బ్యాటింగ్ శైలిపై చాలా ఎక్కువగా ఉందని అభిషేక్ పేర్కొన్నాడు. జియో స్టార్ తో జరిగిన సంభాషణలో అభిషేక్ తన మనసులోని మాటలను పంచుకున్నాడు. హెడ్ తన బ్యాటింగ్ అప్రోచ్ ను ఎలా మార్చాడో, మైదానంలో భయం లేకుండా ఎలా ఆడాలో నేర్పించాడో వివరించాడు. ట్రావిస్ హెడ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి రాకముందు నుండే తాను అతని ఆటను గమనిస్తున్నానని, దాదాపు ఏడాదిన్నర కాలంగా అతని బ్యాటింగ్ స్టైల్ తనను ఆకట్టుకుందని అభిషేక్ తెలిపాడు. అతను తన టీమ్ మేట్ అయినప్పుడు తాను చాలా సంతోషించానని, అతనితో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం ఒక గొప్ప అనుభవమని వెల్లడించాడు. అతనితో మాట్లాడినప్పుడు మొదట అడిగింది అతని బ్యాటింగ్ మైండ్‌సెట్ గురించేనని, మూడు ఫార్మాట్లలోనూ అతను బౌలర్లపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తాడో తెలుసుకోవాలని అనుకున్నానని అభిషేక్ చెప్పాడు. బ్యాటింగ్ విషయంలో ట్రావిస్ హెడ్ చాలా సింపుల్ ప్లాన్ ఫాలో అవుతాడని అభిషేక్ తెలిపాడు. "బంతిని జాగ్రత్తగా గమనించు, మొదటి బంతి నుండే బాదగలనని నీకు అనిపిస్తే ఏమాత్రం ఆలోచించకుండా షాట్ ఆడేయ్ అని హెడ్ నాకు సలహా ఇచ్చాడు. ఐపీఎల్ ప్రాక్టీస్ సెషన్లలో నేను అదే ఫాలో అయ్యాను. ఇప్పుడు నా

# రియాన్ పరాగ్‌కు భారీ షాకిచ్చిన బీసీసీఐ!



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ సిగరెట్ వివాదాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. అతడి మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధిస్తున్నట్లు పేర్కొంది. అలాగే పరాగ్ ఖాతాలో 1 డీమెరిట్ పాయింట్ కూడా చేర్చినట్లు తెలిపింది. ఈ మేరకు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. పరాగ్ ఐపీఎల్ నిబంధనలు ఉల్లఘించినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.'పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి కోడ్ 2.21ను రియాన్ పరాగ్ ఉల్లంఘించాడు. దీనిని లెవెల్ 1 తప్పిదంగా భావిస్తూ అతడి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ, 1 డీమెరిట్ పాయింట్ చేర్చుతున్నాం' అని ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ పేర్కొంది. పరాగ్ కూడా తన తప్పును అంగీకరించినట్లు తెలిసింది. అలాగే మ్యాచ్ రిఫరీ అమిత్ శర్మ విధించిన ఫైన్‌ను స్వీకరించాడు. కాగా, ఇటీవల ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రియాన్ పరాగ్ చేసిన పని వివాదాస్పదం అయ్యింది. ఈ మ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్ 16వ ఓవర్లో డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చొని ఉన్న పరాగ్ ఈ సిగరెట్ (ఎలక్ట్రిక్ సిగరెట్) తాగుతూ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై పెద్ద దుమారమే రేగింది. డ్రెస్సింగ్ రూమ్‌లో అలాంటి పనులు చేయడంపై నెటిజన్లు సైతం పరాగ్‌పై మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న బోర్డు ఈ మేరకు చర్యలు చేపట్టింది.

అయితే భారత్‌లో ఈ సిగరెట్ల వాడకంపై నిషేధం ఉంది. వీటిని కేంద్ర ప్రభుత్వం 2019లోనే బ్యాన్ చేసింది. ఎలక్ట్రిక్ సిగరెట్లు, ఆ పరికరాల ఉత్పత్తి, అమ్మకం, కొనుగోలు, వాడకాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. దీంతో పరాగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఈ నిబంధన ఉల్లంఘిస్తే ఎవరైనా సరే 'ప్రొహిబిషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ సిగరెట్స్ యాక్ట్ (రాజుజూ) 2019' ప్రకారం రూ. లక్ష జరిమానాతోపాటు, జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## తిరుమల శ్రీనివాసుని సన్నిధిలో.. ఘనంగా బెల్లంకొండ శ్రీనివాస్ వివాహం



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక ఇంటివాడయ్యారు. ఆయన తన కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. కావ్య రెడ్డితో కలిసి ఏడడుగులు వేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో బుధవారం రాత్రి వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవంలో వధూవరులు బెల్లంకొండ శ్రీనివాస్, కావ్య రెడ్డి సంప్రదాయ పట్టు వస్త్రాలలో మెరిసిపోయారు. నూతన దంపతులు చూడముచ్చటగా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ శుభకార్యానికి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సినీ రంగ ప్రముఖులు కూడా ఈ వేడుకకు విచ్చేసి కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, నిర్మాతలు, దర్శకులు కూడా ఈ పెళ్లికి హాజరై సందడి చేశారు.

అత్యంత సన్నిహితుల మధ్య జరిగిన ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమ అభిమాన హీరో కొత్త జీవితాన్ని ప్రారంభించడంతో అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొత్త దంపతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నారు.

## మోదుగ ఆకుల గంపతో అనుపమ..

### 'భోగి' నుంచి ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్!

యంగ్ హీరో శర్వానంద్ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'భోగి'. ఈ చిత్రం నుంచి తాజాగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'కందుల సులోచన రాణి' అనే పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

విడుదలైన పోస్టర్‌లో అనుపమ పూర్తి గ్రామీణ యువతి అవతారంలో కనిపించారు. కాళ్లకు చెప్పులు లేకుండా మట్టి దారిలో నడుస్తూ, తలపై మోదుగ ఆకులు నింపిన పెద్ద గంపను మోస్తున్నారు. మరో చేతిలో ఆకులు, టిఫిన్ బాక్స్ పట్టుకుని ఉన్నారు. పాతకాలపు లంగావోణి, ఆమె ముఖంలో కనిపిస్తున్న దృఢమైన భావాలు పాత్రలోని తీవ్రతను సూచిస్తున్నాయి. వెనుక మట్టి ఇళ్లు, పశువులతో కూడిన పల్లెటూరి వాతావరణం కనిపిస్తోంది. ఈ చిత్రంలో సులోచన రాణి ప్రకృతితో మమేకమై జీవించే, ఎంతో ధైర్యంగల యువతిగా కనిపించనుందని తెలుస్తోంది. మోదుగ ఆకులతో విస్తరాకులు తయారు చేస్తూ జీవనం సాగించే ఆమె పాత్రలో సహనం, బలం రెండూ ఉట్టిపడతాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే.

1960ల ప్రారంభంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ కల్పిత గ్రామంలో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా 'భోగి' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో డింపుల్ హయతి మరో కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల రాజమహేంద్రవరం, రంపచోడవరం, మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణను చిత్రబృందం పూర్తి చేసింది. తదుపరి షెడ్యూల్ మే మొదటి వారం నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభం కానుంది.

భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కిషోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రఫీ, కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్ అందిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 28న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.






## ప్రశాంతంగా నిద్రపోవడానికి 2062 వరకు ఆగాలేమో

దక్షిణాది చిత్రసీమలో చెక్కుచెదరని అందంతో, తిరుగులేని క్రేజ్‌తో దూసుకుపోతున్న త్రిష ఇన్‌స్టాగ్రామ్ లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడూ గ్లామర్ ఫొటోలు, సినిమా అప్‌డేట్స్ ఇచ్చే త్రిష, ఈసారి తన వ్యక్తిగతమైన 'నిద్ర' గురించి చేసిన వింత లెక్క నెటిజన్లను అటు నవ్విస్తూనే, ఇటు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "ఒక గంట నిద్రను కోల్పోతే, దాని నుండి కోలుకోవడానికి నాకు నాలుగు రోజులు పడుతుంది. ఈ లెక్కన నేను మళ్ళీ ప్రశాంతంగా నిద్రపోవాలంటే 2062 వరకు ఆగాల్సిందేమో" అంటూ త్రిష చేసిన కామెంట్ వైరల్ అవుతోంది. ఆమె సరదాగా అన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె షూటింగ్ షెడ్యూల్స్ ఎంత బిజీగా ఉన్నాయో, ఆమె ఎంతటి పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారో ఈ మాటలు ప్రతిబింబిస్తున్నాయి. త్రిష ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యుత్తమ దశలో ఉన్నారు. మెగాస్టార్ చిరంజీవితో భారీ సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'తో పాటు, తమిళంలో సూర్యతో 'కరుప్పు' వంటి క్రేజీ ప్రాజెక్టులతో ఆమె డైరీ ఫుల్ అయిపోయింది. వరుస ప్రయాణాలు, రాత్రింబవళ్లు షూటింగులతో తీరిక లేకుండా గడపడం వల్లే ఆమెకు సరైన విశ్రాంతి దొరకడం లేదని స్పష్టమవుతోంది. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లు, రాజకీయ అరంగేట్రంపై జరుగుతున్న ప్రచారం వంటివి కూడా ఆమెను కొంత ఒత్తిడికి గురిచేస్తుండవచ్చు. అందుకే తనకున్న మానసిక అలసటను ఇలా చమత్కారంగా సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.



## రణ్‌వీర్ సింగ్ 'ప్రళయ్' ఆగిపోయిందన్న వార్తల్లో నిజం లేదన్న టీమ్

ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి

'ధురంధర్' ఫ్రాంచైజీతో భారీ విజయాన్ని అందుకున్న బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, దర్శకుడు జై మెహతాతో కలిసి 'ప్రళయ్' అనే పోస్ట్-అపోకలిప్టిక్ థ్రిల్లర్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ వార్తలు గుప్పుమన్నాయి. రణ్‌వీర్‌కు, దర్శకుడికి మధ్య సృజనాత్మక విభేదాలు తలెత్తాయని, దాంతో సినిమాను పక్కన పెట్టారని ప్రచారం జరిగింది. ఈ పుకార్లపై చిత్రబృందానికి చెందిన సన్నిహిత వర్గాలు స్పందించాయి. 'ప్రళయ్' ఆగిపోయిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు. "ప్రళయ్ సినిమా గురించి వస్తున్న ఊహాగానాలు పూర్తిగా నిరాధారమైనవి. ఈ ప్రాజెక్ట్ షెడ్యూల్ ప్రకారమే ముందుకు సాగుతోంది" అని తెలిపారు. అంతేకాకుండా, ఈ ఏడాది ఆగస్టు నుంచి సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, స్క్రిప్ట్‌ను రణ్‌వీర్, జై మెహతా ఇప్పటికే ఫైనల్ చేశారని పేర్కొన్నారు.

## లండన్ ప్రేమ కథతో ఆనంద్ దేవరకొండ 'ఎపిక్'..

బేబీ' బ్లాక్ బస్టర్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం 'ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్'. 'చ90ం: ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆదిత్య హాసన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ టీజర్ బుధవారం విడుదలై ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'చ90ం' సిరీస్‌లో మెప్పించిన ఆదిత్య పాత్ర చుట్టూనే ఈ సినిమా కథ తిరుగుతుంది. మధ్యతరగతి కుటుంబంలో పెరిగిన ఆ యువకుడు ఇంటి సభ్యుల ఒత్తిడితో పైచదువుల కోసం యూకే వెళతాడు. అక్కడ వైష్ణవీ చైతన్యతో ప్రేమలో పడితే ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయనేది ఈ టీజర్‌లో చూపించారు. ఆనంద్ దేవరకొండ తన సహజ సిద్ధమైన నటనతో మధ్యతరగతి యువకుడిగా ఒదిగిపోయారు. పక్కా లోకల్ అబ్బాయి ఫారిన్ వెళితే పడే ఇబ్బందులను కామెడీగా చూపిస్తూనే, మరోవైపు ఎమోషనల్ లవ్ ట్రాక్‌ను కూడా ఆదిత్య హాసన్ టచ్ చేసినట్లు టీజర్‌ను బట్టి తెలుస్తోంది. యూకే నేపథ్యంలోని విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా ఉన్నాయి. ఆనంద్, వైష్ణవి మధ్య కెమిస్ట్రీ మరోసారి వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది. ఫస్ట్ సెమిస్టర్ అని టైటిల్‌లో ఉండటంతో ఇది యూత్, స్టూడెంట్స్ ఆడియన్స్‌ను టార్గెట్ చేసినట్లు స్పష్టమవుతోంది.




## అందరినీ అలరించే సినిమా

డిఫరెంట్ ఎంటర్‌టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్... రైటర్–, డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం'తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో హీరో శ్రీవిష్ణు స్పెషల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. 'గాయపడ్డ సింహం' విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ వీసా స్టాంపింగ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ "డైరెక్టర్ కశ్యప్‌కి ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ ఉంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది"అని అన్నారు. డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్ మాట్లాడుతూ "జేడీ, తరుణ్ ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. శ్రీ విష్ణు ఈ సినిమాలో భాగం కావడం మా అదృష్టంగా భావిస్తున్నాను. అందరినీ అలరించే సినిమా ఇది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా రోహిత్, జేడీ చక్రవర్తి, ఫారియా అబ్దుల్లా, మానస చౌదరి, పవన్ సాదినేని, స్వీకర్ అగస్తి, శ్రీరామ్ ఆదిత్య, సాయి మార్తాండ, హుస్సేన్ షా కిరణ్, హసిత్ గోలి, సందీప్ రాజ్, సందీప్, భాను కిరణ్, దివ్య పాల్గొన్నారు.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com